



'సోమశిల'కు 3 వేల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో

అనంతసాగరం, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): సోమశిల జలాశయానికి ఎగువ నుంచి బుధవారం 3వేల క్యూసెక్కుల ప్రవాహం కొనసాగుతోంది. డ్యాంలో 71.983 టీఎంసీల నీరు నిల్వ ఉండగా, దిగువ డెల్టాకు 1,550, కండలేరుకు 1,200, ఉత్తర కాలువకు 650, దక్షిణ కాలువ 350 క్యూసెక్కులు సరఫరా చేస్తున్నారు.



హ్యాపీ.. హ్యాపీ... క్రిస్మస్!

భక్తిశ్రద్ధలతో యేసు జన్మదిన వేడుకలు
జిల్లావ్యాప్తంగా చర్చిలలో ప్రార్థనలు



భక్తులను ఆశీర్వదిస్తూ..



నెల్లూరు : డౌనీహాలులో భక్తులు



రథంపై కొలువుదీరిన బాలయేసు



రథం లాగుతున్న మంత్రి నారాయణ తదితరులు



జోరుగా కురుస్తున్న వర్షంలోనూ సాగుతున్న బాలయేసు రథం, ఉత్సవంలో భక్తులు



కొవ్వొత్తులు వెలిగిస్తూ..

నెల్లూరు (సాంస్కృతికం), డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి) : హ్యాపీ.. హ్యాపీ.. క్రిస్మస్ అంటూ క్రైస్తవులు యేసుక్రీస్తు జన్మదిన వేడుకలను భక్తిశ్రద్ధలతో ఉత్సాహంగా జరుపుకున్నారు. జిల్లావ్యాప్తంగా క్రైస్తవ ప్రార్థనా మందిరాల్లో దైవ ప్రార్థనలు, బైబిల్ పఠనంతోపాటు సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. ఈ సందర్భంగా కేకు కట్ చేసి ఒకరినొకరు తినిపించుకుంటూ తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. నగరంలోని బిషప్ హౌస్‌లోని రోమన్ క్యాథలిక్ చర్చిలో రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ, ఆయన కుమార్తె డాక్టర్ భరత్ శరణి పాల్గొని దైవప్రార్థనలు చేసి, క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియచేశారు. క్రీస్తుప్రభువు ఆశీస్సులతో రాష్ట్రం, జిల్లా సర్వతోముఖాభివృద్ధి చెందుతుందని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే జిల్లావ్యాప్తంగా ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు, అన్ని రాజకీయ పార్టీల నాయకులు తమ తమ పరిసర ప్రాంతాల్లోని చర్చిలలో జరిగిన వేడుకల్లో పాల్గొన్నారు.

● బాల యేసు రథం ఊరేగింపు

క్రిస్మస్ పర్వదినం సందర్భంగా బుధవారం సాయంత్రం నగరోత్సవం జరిగింది. బాల యేసు కొలువుదీరిన రథం సుబేదారుపేట, కపాడిపాళెం సంతపేటల మీదుగా బిషప్ హౌస్‌కి చేరింది. మంత్రి నారాయణ రథంలాగి ప్రసంగించారు. జోరుగా కురుస్తున్న వర్షంలోనూ క్రైస్తవులు రథం వెంట నడిచారు.

రేషన్ కార్డుల విభజన

- డీలర్లకు నోటీసుల అందజేత
- షాపుల తగ్గింపుపై ఆందోళన
- గిట్టుబాటు కాదంటున్న నిర్వాహకులు
- కొత్తగా 397 దుకాణాల ఏర్పాటు

నెల్లూరు (హరనాథపురం), డిసెంబరు 25(ఆంధ్రజ్యోతి) : రేషన్ కార్డుల విభజన ప్రక్రియ జిల్లాలో ప్రారంభమైంది. కార్డులను విభజించిన తరువాత కొత్త షాపులు ఏర్పాటు చేసి, కొత్తగా డీలర్లను నియమించనున్నారు. ప్రస్తుతం పని చేస్తున్న, ఎక్కువ కార్డులు కలిగి ఉన్న డీలర్లకు సివిల్ సప్లయిస్ అధికారులు నోటీసుల జారీ చేశారు. వారికున్న కార్డుల వివరాలు పేర్కొంటూ, నిబంధనల ప్రకారం ఎక్కువ ఉన్న కార్డులను తొలగించి, కొత్త షాపులు కేటాయిస్తామని పేర్కొన్నారు.

● కార్డుల విభజనతో రచ్చ

నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలో ఒక్కో డీలర్‌కు 600-650 కార్డులు ఉండేలా అధికారులు చర్యలు చేపట్టారు. దీనిపై డీలర్లు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. తమకు 600 కార్డులు కేటాయిస్తే తీవ్రంగా నష్టపోతామని వాపోతున్నారు. ఇక మున్సిపాలిటీల్లో ఒక్కో డీలర్‌కు 500-550 కార్డులు, గ్రామాలలో 400-450 కార్డులు ఉండేలా చర్యలు చేపట్టారు.


● చాలీచాలని కమీషన్‌తో..

నెల్లూరు కార్పొరేషన్ పరిధిలో రేషన్ షాపులకు ఇంటి అద్దె సమస్య ప్రధానాంశంగా ఉంది. చిన్న గదిని అద్దెకు తీసుకున్నా రూ.7వేలకు తక్కువ ఉండటం లేదు. గుమాస్తాను నియమించుకుని, కరెంటు వాడితే రూ.6500 ఖర్చవుతుంది. ఉదాహరణకు ఒక డీలరుకు 650 కార్డులు ఉంటే, అతనికి కార్డుకు 15కిలోల వంతున బియ్యం అలాట్‌మెంట్ ఇచ్చినప్పుడు 9750 కేజీల బియ్యం అందుతుంది. కిలోకి రూపాయి వంతున రూ.9750 కమీషన్ వస్తుంది. ఇంటి అద్దె, గుమాస్తా, కరెంటు ఖర్చులు సుమారు రూ.13,500 అవుతుంది. ఈ లెక్కన డీలరే తన సొంత డబ్బును ఖర్చుచేసి రేషన్ షాపు నడుపుకోవాలి. 40 ఏళ్లుగా జిల్లాలోని డీలర్లు రేషన్ షాపులనే నమ్ముకుని పనిచేస్తున్నారు. చాలీచాలని కమీషన్‌తో షాపులను నెట్టుకొస్తున్నారు. కార్డుల సంఖ్య తగ్గిస్తే తమకు ఇబ్బందికర పరిస్థితులు తప్పవని డీలర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

● కొత్తగా 397 షాపులు

జిల్లాలో 1,513 రేషన్ షాపులు ఉండగా, 7.33 లక్షల కార్డులు ఉన్నాయి. మృతులు, షాపులను నిర్వహించలేక వెళ్లి పోయిన వారి వల్ల 269 ఖాళీలు ఉన్నాయి. కొత్తగా 128 షాపులను ఏర్పాటు చేయాలని అధికారులు నిర్ణయించారు. మొత్తం 397 షాపులకు డీలర్ల నియామకానికి త్వరలో నోటిఫికేషన్ ఇచ్చి పరీక్ష నిర్వహించనున్నారు.

850 కార్డులు ఉండేలా చూడాలి



నెల్లూరు కార్పొరేషన్ పరిధిలో ఒక్కొక్క డీలర్‌కు 850 కార్డులు ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలి. 600-650 కార్డులు కేటాయిస్తే డీలర్లు తీవ్రంగా నష్టపోతారు. అధికారులు ఆలోచించి నిర్ణయం తీసుకుని డీలర్లను ఆదుకోవాలి.

\- శేగు కుమారస్వామి, అధ్యక్షుడు, నెల్లూరు నగర చౌకధరల దుకాణ డీలర్ల సంక్షేమ సంఘం



వెలుగు నీడలు

తొలిసగం గతుకులు

మలిసగం అతుకులు

ఆరు నెలల క్రితం వరకూ రోడ్ల దుస్థితి ఎలా ఉందో గుర్తుందా? ఏ రోడ్డుపై ఎక్కడ గుంత ఉందో కూడా తెలియని పరిస్థితి. ఎంతో మంది ఆ గుంతల్లో పడి ఒళ్లు హూనం చేసుకున్నారు. కొందరు ప్రాణాలు కూడా కోల్పోయారు. ఎన్నో కుటుంబాల్లో విషాదం నెలకొన్నా.. నాటి వైసీపీ ప్రభుత్వం గుంతల రోడ్లను పట్టించుకున్న దాఖలాలు లేవు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే గుంతల రోడ్లపై దృష్టి పెట్టింది. ఇప్పటికిప్పుడు రోడ్డు మొత్తాన్ని బాగు చేయడం సాధ్యపడదు కాబట్టి వెంటనే గుంతలను పూడ్చాలని నిర్ణయించింది. నిధులు కూడా మంజూరు చేయడంతో మరమ్మతు పనులు వేగంగా జరుగుతున్నాయి. ఇక గ్రామాల్లో మట్టి రోడ్ల కష్టాలను తీరుస్తూ సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టింది. ఐదేళ్ల తర్వాత మళ్లీ గ్రామీణ ప్రాంతాల్లో కాంక్రీట్ రోడ్ల శోభ కనిపిస్తుండటం విశేషం. అదే సమయంలో కాంట్రాక్టర్లకు పెండింగ్ బిల్లులు చెల్లిస్తుండటంతో ఏళ్ల తరబడి అర్ధంతరంగా ఆగిపోయిన రోడ్ల పనుల్లోనూ కదలిక మొదలైంది.

\- నెల్లూరు, (ఆంధ్రజ్యోతి)



నాడు ఇలా..

జలదంకి మండలం 9వ మైలు-బ్రాహ్మణక్రాక మధ్య వైసీపీ హయాంలో గుంతలమయంగా ఉన్న ఆర్‌అండ్‌బీ రోడ్డు. ఈ రహదారిపై ప్రయాణించాలంటే వాహనదారులు హడలిపోయేవారు.



నేడు ఇలా..

ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చాక ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఈ రోడ్డుకు మరమ్మతులు చేయించారు. రెండు నెలల్లోనే రూ.1.6 కోట్లతో రహదారులను మరమ్మతులు చేయించగలిగారు.

గుంత పూడింది..

కష్టం తీరింది

- కూటమి ప్రభుత్వంలో రోడ్లకు మహర్దశ
- రూ.18 కోట్లతో ప్యాచ్ వర్కులు
- రూ.67.8 కోట్లతో సీసీ రోడ్ల నిర్మాణం
- పెండింగ్ బిల్లుల చెల్లింపుతో మొదలైన పనులు
- వైసీపీ ప్రభుత్వంలో నరకం చూసిన ప్రజలు
- గగ్గోలు పెట్టినా నాడు పట్టించుకున్నవారే లేరు

వైసీపీ హయాంలో గ్రామీణ రోడ్ల మాట అటుంచితే ప్రధాన రోడ్లు కూడా దారుణంగా దెబ్బతిన్నాయి. కనీసం ప్యాచ్‌లు కూడా వేయకపోవడంతో గుంతలు కాస్తా గోతులుగా మారిపోయాయి. ఇప్పుడు రోడ్డు మొత్తాన్ని బాగు చేయాల్సిన దుస్థితి దాపురించింది. ప్రజల కష్టాలను అప్పట్లోనే వైసీపీ జడ్పీటీసీలు, ఇతర ప్రజాప్రతినిధులు ప్రభుత్వ వేదికలపై పలుమార్లు మాట్లాడినా స్పందన లేదు. ఎన్నికల సమయంలో అనేక ప్రాంతాల్లో వైసీపీ నాయకులను ప్రజలు నిలదీశారంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. అయితే కూటమి ప్రభుత్వాన్ని తెచ్చుకున్న ప్రజలు.. రోడ్ల కష్టాలను తీర్చుకుంటున్నారు. ప్రజల కష్టాలను అత్యవసరంగా తొలగించేందుకు ముందుగా ప్యాచ్‌లు వేయాలని నిర్ణయించింది అందుకుగానూ జిల్లాకు రూ.18 కోట్లు మంజూరు చేసింది. మొత్తం 800 కిలోమీటర్ల పొడవున ఆర్‌అండ్‌బీ రోడ్లపై ఉన్న గుంతలను పూడుస్తున్నారు. సంక్రాంతిలోపు గుంతల పూడ్చే కార్యక్రమం పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. అలాగే రోడ్లకు ఇరువైపులా అల్లుకుపోయిన కంప చెట్లను కూడా తొలగిస్తుండటం విశేషం. కాగా మరో 125 కి.మీ రోడ్లను పూర్తిగా అభివృద్ధి చేసేందుకు రూ.84 కోట్లతో ఆర్‌అండ్‌బీ అధికారులు ప్రతిపాదనలు పంపారు.

● పల్లెలకు సిమెంటు రోడ్ల కళ

గ్రామీణ ప్రాంతాల్లో సీసీ రోడ్ల నిర్మాణానికి పట్టిన గ్రహణం కూటమి ప్రభుత్వం రాకతో వీడింది. గత ప్రభుత్వంలో మాదిరి ఉపాధి హామీ పథకం నిధులను అనవసర ఖర్చులకు ఉపయోగించకుండా ఈ నిధులతో గ్రామాల్లో సిమెంటు రోడ్ల నిర్మాణం చేపట్టాలని సంకల్పించింది. అందులో భాగంగా ఈ ఏడాది జిల్లాలో 147 కిలోమీటర్ల మేర సీసీ రోడ్ల నిర్మాణానికి సెప్టెంబరులో అనుమతులు మంజూరు చేసింది. అందుకు రూ.67.8 కోట్లతో అంచనాలు రూపొందించి అనుమతించింది. ఒక్క నెల్లూరు అర్బన్ మినహా మిగిలిన 37 మండలాల్లోనూ ఈ వర్కులు మంజూరయ్యాయి. మొత్తం 1157 వర్కులు మంజూరవగా ఇప్పటికే 998 వర్కులను పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం అధికారులు టెండర్లు పిలిచి పనులు మొదలుపెట్టించారు. పనులు కూడా వేగంగా జరుగుతున్నాయి. ఇప్పటికే 53 కిలోమీటర్ల మేర సీసీ రోడ్లను పూర్తి చేశారు. అందుకు గానూ రూ.22 కోట్లను ఇప్పటికే ఖర్చు చేశారు. మిగిలిన రోడ్లను కూడా వచ్చే ఏడాది మార్చిలోపు పూర్తి చేసేలా టార్గెట్ పెట్టుకున్నారు. వైసీపీ ప్రభుత్వం ఉన్నన్ని రోజులూ బిల్లులు ఇవ్వరన్న కారణంతో కాంట్రాక్టర్లు పనులు చేసేందుకు ముందుకు వచ్చేవారు కాదు. ఇప్పుడు చేసిన సీసీ రోడ్ల పనులకు ఎప్పటికప్పుడు బిల్లులు చెల్లించేందుకు ప్రభుత

● మొదలైన రోడ్ల పనులు

గత ప్రభుత్వం అభివృద్ధిని పూర్తిగా విస్మరించిందనడానికి నిదర్శనం రోడ్లు. ఐదేళ్లలో అనేక రోడ్లకు టెండర్లు పిలిచినా వాటిలో పూర్తి చేసిన వాటిని వేళ్ల మీద లెక్కపెట్టవచ్చు. ఆఖరుకు కేంద్ర ప్రభుత్వం తన భాగస్వామ్యంతో మంజూరు చేస్తున్న రోడ్లను కూడా బాగు చేయలేకపోయారు. కొంత పనులు చేశాక కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించకపోవడంతో ఈ పనులను అర్థాంతరంగా నిలిపేశారు. ఏళ్ల తరబడి బిల్లులు చెల్లించకపోవడంతో కాంట్రాక్టర్లు కూడా పనులు చేయాలంటే భయపడి పోయారు. జిల్లాలోనే రూ.వందల కోట్ల బిల్లులను వైసీపీ ప్రభుత్వం పెడింగ్ పెట్టింది. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ పెండింగ్ బిల్లులను క్రమపద్ధతిలో చెల్లిస్తూ వస్తోంది. జిల్లాలోని కాంట్రాక్టర్లకు కూడా బిల్లులు అందడంతో కొన్ని రోడ్డు వర్కుల్లో కదలిక వచ్చింది. ఎన్డీబీ ప్రాజెక్ట్ కింద ఆగిపోయి ఉన్న బుచ్చి-దగదర్తి, కావలి-తుమ్మలపెంట వంటి రోడ్డు నిర్మాణ పనులు మొదలయ్యాయి. రాజుపాలెం-ఇస్కపల్లి రోడ్డు పనులను తిరిగి ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. సీఆర్ఐఎఫ్ కింద మంజూరైన రోడ్ల పనులు కూడా ఇప్పుడిప్పుడే మొదలవుతున్నాయి. మొత్తంగా ఈ ఏడాది మొదటి ఆరు నెలలు గుంతల రోడ్లతో నరకం అనుభవించిన ప్రజలకు ఆ తర్వాత కొంచెం కొంచెంగా ఉపశమనం కలుగుతోంది.



అనంతసాగరం మండలం సోమశిల గ్రామంలో జరుగుతున్న సీసీ రోడ్డు నిర్మాణం



వేసిన కొద్దిరోజులకే..

రాపూరు-గూడూరు ప్రధాన రోడ్డు ఇది. వైసీపీ హయాంలో ఈ రోడ్డుపై తట్టెడు మట్టిపోసిన దాఖలాలులేవు. అయితే ఎన్డీఏ కూటమి అధికారంలోకి రాగానే రాపూరు-గూడూరు రోడ్డు మద్దిలమడుగు జంక్షన్ నుంచి మరమ్మతులు చేపట్టారు. అయితే, రోడ్డు వేసిన కాంట్రాక్టర్ నాసిరకంగా పనులు చేపట్టడంతో ఇదిగో ఇలా మళ్లీ మొదటికి వచ్చింది. చిన్నపాటి వర్షానికే గోతుల్లో నీరు చేరడంతో వాహనదారులు ఇబ్బందులకు గురవుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డు పనులు నాణ్యతగా చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.


\- రాపూరు, (ఆంధ్రజ్యోతి)

చలి.. వర్షం



నెల్లూరు : వెంకటేశ్వరపురం వంతెనపై మంచు

బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం ప్రభావంతో జిల్లావ్యాప్తంగా రెండురోజులుగా చిరుజల్లులు పడుతున్నాయి. కొన్నిప్రాంతాల్లో మోస్తరు వర్షం కురిసింది. బుధవారం ఉదయం నుంచి 11 గంటల వరకు పొగమంచు కమ్మేసింది. రహదారులపై వాహనాలు కూడా కనిపించనంత స్థాయిలో మంచుదుప్పటి పరుచుకుంది. దీంతో వాహనదారులు అవస్థలు పడ్డారు. వాతావరణం చల్లబడి చలిగాలులు వీస్తుండటంతో వృద్ధులు, పిల్లలు వణికిపోతున్నారు. మరో రెండురోజులపాటు వర్షం వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ ప్రకటించడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.



నెల్లూరు : జొన్నవాడ రోడ్డులో వర్షంలోనూ హహనదారులు



వైభవంగా సహస్ర కలిశాభిషేకం

నెల్లూరులోని అయ్యప్పస్వామి ఆలయంలో జరుగుతున్న మండల పూజల్లో భాగంగా బుధ వారం ఉదయం సహస్ర కలిశాభి షేకం వైభవంగా జరిగింది. శ్రీవేలి ఉత్సవం, అన్నదాన కార్యక్రమాలు జరిగాయి. సాయంత్రం పూలంగిసేవ, మహాదీపా రాధన, భగవతిసేవ, అత్తాళం పూజలు, పడికర్పూర హారతులు జరిగాయి. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ధర్మకర్తలు, ఉభయకర్తలు పర్యవేక్షించారు.

- నెల్లూరు (సాంస్కృతికం), (ఆంధ్రజ్యోతి)

పేరు మార్పు.. ఇంకెన్నాళ్లు!?



ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చి ఆరు నెలలైనా పంచా యతీ అధికారులు, వ్యవసాయ శాఖాధికారులు ఇంకా గుర్తించనే లేదు. ఇందుకు వలేటివారిపాలెం లోని ఆర్‌బీకే నిదర్శం. మండలం లోని అంకభూపాలపురం, వలేటివారి పాలెం, శింగ మనేనిపల్లె, నలదల పూరు గ్రామాల్లోని ఆర్‌బీకేలను రైతు సేవా కేంద్రాలుగా ఇప్పటికీ పేరు మార్చ లేదు. అధికారుల నిర్లక్ష్యంతో ప్రభుత్వ ఆదేశాలను పట్టించుకోలేదు. ఇప్పటికైనా పేరు మార్చాలని ప్రజలు కోరుతున్నారు.

-వలేటివారిపాలెం, (ఆంధ్రజ్యోతి)

230 గ్రాముల గంజాయి స్వాధీనం

- ఇద్దరు విక్రయదారుల అరెస్టు



విలేకరులతో మాట్లాడుతున్న సీఐ వెంకటరావు

ఉదయగిరి, డిసెంబరు 25: పట్టణ శివారు ప్రాంతంలో గంజాయి విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసినట్లు సీఐ ఎన్ వెంకట రావు తెలిపారు. బుధవారం స్థానిక సర్కిల్ కార్యాలయంలో ఎస్ఐ కర్నాటి ఇంద్రసేనారెడ్డితో కలిసి విలేఖరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ ఆదేశాల మేరకు కావలి డీఎస్పీ శ్రీధర్ పర్యవేక్షణలో ఉదయగిరి సర్కిల్ పరిధిలో గంజాయి విక్రయాలపై ప్రత్యేక నిఘా ఉంచామన్నారు. అందులో భాగంగా మంగళవారం ఉదయగిరి-సీతారామపురం మార్గంలోని 167-బీజీ జాతీయ రహదారి సమీపంలో వరికుంటపాడు మండలం జీ.కొండారెడ్డిపల్లి గ్రామానికి చెందిన ముప్పే చినకొండయ్య దగ్గర ఉదయగిరి పట్టణం స్టేట్‌పేటకు చెందిన దాసరి సుధాకర్ కొనుగోలు చేస్తుండగా రెడ్‌హ్యాండెడ్‌గా అదుపులోకి తీసుకున్నామన్నారు. వారి వద్ద నుంచి 230 గ్రాముల గంజాయితోపాటు రూ.1500 నగదు, సెల్‌ఫోన్‌లు స్వాధీనం చేసుకున్నామన్నారు. విచారణలో భైరవకోన సాధువుల దగ్గర గంజాయి తెచ్చుకున్నట్లు తేలిందన్నారు. శ్రీశైలం, విశాఖపట్టణం నుంచి వచ్చే సాధువుల వద్ద గంజాయి కొనుగోలు చేస్తున్నట్లు తెలిసిందన్నారు. గంజాయి విక్రయాలపై ప్రత్యేక బృందాలతో నిఘా ఏర్పాటు చేశామన్నారు. అలాగే సర్కిల్ పరిధిలో గంజాయి సేవించిన పలువురిని అదుపులోకి కౌన్సిలింగ్ ఇచ్చామన్నారు. అసాంఘిక కార్యకలాపాలపై పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది ఉన్నారు.

కర్ణాటక మద్యం సీసాల స్వాధీనం



స్వాధీనం చేసుకున్న మద్యం సీసాలతో సీఐ లక్ష్మణస్వామి, సిబ్బంది

ఉదయగిరి, డిసెం బరు 25(ఆంధ్ర జ్యోతి): ఉదయగిరి ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బ్రాహ్మణపల్లి టోల్ ప్లాజా వద్ద 37 కర్ణాటక మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నట్లు సీఐ టీ లక్ష్మణస్వామి తెలిపారు. బుధ వారం స్థానిక కార్యాల యంలో ఆయన విలేఖరులతో మాట్లాడుతూ బ్రాహ్మణ పల్లి టోల్‌ప్లాజా వద్ద తన సిబ్బందితో కలిసి వాహనాలను తనిఖీ చేస్తుండగా బెంగళూరు నుంచి ప్రకాశం జిల్లా కనిగిరికి వెళుతున్న ఎస్ఆర్ ప్రైవేటు ట్రావెల్స్ బస్సును తనిఖీ చేశామన్నారు. అందులో కర్ణాటక రాష్ట్రం మిలటరీకి చెందిన 15 మద్యం సీసాలను స్వాధీనం చేసుకుని, మద్యాన్ని తరలిస్తున్న సీఎస్‌పురం మండలం జంగాలవారిపల్లి గ్రామానికి చెందిన బత్తులపల్లి శ్రీనివాసులరెడ్డిని అదుపులోకి తీసుకున్నామన్నారు. ఈ దాడుల్లో హెడ్ కానిస్టేబుల్ పోలయ్య, సిబ్బంది రంగయ్య, సుధాకర్, మల్లికార్జున, కేబీఎన్ కుమార్ పాల్గొన్నారు.

గుర్తుతెలియని వాహనం ఢీకొని నాలుగు గేదెల మృతి



గుర్తుతెలియని వాహనం ఢీకొని మృతి చెందిన గేదెలు

కలువాయి, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): మం డలంలోని మాదన్న గారిపల్లె సమీపంలో జాతీయ రహ దారిపై బుధవారం ఉదయం గుర్తు తెలియని వాహనం ఢీకొని నాలుగు గేదెలు మృత్యువాత పడ్డాయి. జీవనాధారమైన సుమారు రూ.2లక్షలు విలువచేసే గేదెలు మృతి చెందాయని యజమాని ఆరె వెంకటేశ్వర్లు ఆవేదన వ్యక్తంచేశాడు. జాతీయ రహదారికి ఇరువైపులా ఉన్న పొలాలవారు రోడ్డు మీదకు కంచె వేయడంతో పశువులు పక్కన పోయే దారిలేక రోడ్డుపై వెళ్తూ వాహనాలు ఢీకొనడంతో మృతిచెందుతున్నాయని పశుపోషకులు వాపోతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి జాతీయ రహదారిపైకి వేసిన కంచెలను తొలగించాలని వారు కోరుతున్నారు.

కోడిపందేలపై దాడి : ఐదుగురి అరెస్టు



పోలీసుల అదుపులో పందెపు రాయుళ్లు, కోడి పుంజులు

కావలి, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): మండలం లోని తుమ్మలపెంట శివారులో కోడి పందేల స్థావరంపై బుధవారం మధ్యాహ్నం ఎస్ఐ సీహెచ్ తిరుమల రెడ్డి తమ సిబ్బందితో దాడి చేశారు. ఈ దాడిలో ఐదు గురిని అదుపులోకి తీసుకుని, వారి వద్ద నుంచి మూడు కోడి పుంజులు, రూ.5,600ల నగదు స్వాధీనం చేసు కున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

గుర్తు తెలియని వాహనం ఢీకొని నక్క మృతి

ఆత్మకూరు, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): ఆత్మకూరు మున్సిపాల్టీ పరిధిలోని వెంకట్రావుపల్లి సమీపంలో నెల్లూరు- ముంబయి జాతీయ రహ దారిపై బుధవారం గుర్తుతెలియని వాహనం ఢీ కొనడంతో నక్క మృతిచెందింది. సమాచారం అం దుకున్న అటవీశాఖ అధికారులు సంఘటన స్థలా నికి చేరుకుని మృతిచెందిన నక్కను పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ప్రభుత్వ పశువైద్యశాలకు తరలిం చారు. పోస్టుమార్టం అనంతరం దహన సంస్కా రం చేపడతామని రాజుపాలెం బీట్ ఆఫీసర్ దొరసానమ్మ తెలిపారు.



మృతి చెందిన నక్క

చికెన్ ధరలు

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్

	కిలో
బాయిలర్ లైవ్	111
లేయర్ లైవ్	100
స్కిన్ చికెన్	204
స్కిన్‌లెస్	224
లేయర్	170

బంగారం, వెండి ధరలు

బంగారం (22 క్యారెట్లు)

ఒక గ్రాము ధర	రూ.7313
వెండి కిలో ధర	రూ. 90,200
వెండి ఒక గ్రాము	రూ.93.20

వైద్య ఆరోగ్య శాఖలో ఇష్టారాజ్యం

- రిజర్వ్ వైద్యులు ఎక్కడ ఉంటారో తెలియదు
- హాజరు వేయరు.. అందుబాటులో ఉండరు
- కొనసాగుతున్న అక్రమ డిప్యూటేషన్లు
- నూతన డీఎంహెచ్‌వోకు ఎన్నో సవాళ్లు

నెల్లూరు (వైద్యం), డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి) : జిల్లా వైద్య ఆరోగ్య శాఖలో వైద్యులు, ఉద్యోగులు ఇష్టారాజ్యాంగం వ్యవహరిస్తున్నారు. కొందరు వైద్యులైతే అసలు హాజరు వేయకపోగా వారు ఎక్కడ ఉంటారో కూడా తెలియని పరిస్థితి నెలకొంది. దీనిపై నూతన డీఎంహెచ్‌వో డాక్టర్ సుజాత ఆరా తీయగా వారు ఎక్కడ ఉంటారో తెలియదని ఉద్యోగుల నుంచి సమాధానం వచ్చినట్లు తెలిసింది.

జిల్లాలో 52 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఉండగా వాటిలో ప్రస్తుతం 134 మంది వైద్యులు పనిచేస్తున్నారు. ఎవరైనా వైద్యులు సెలవు పెడితే ఆ స్థానంలో పనిచేసేందుకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో నలుగురు వైద్యులు రిజర్వ్‌గా ఉన్నారు. అయితే వీరు సక్రమంగా హాజరు వేయకపోగా జిల్లా కార్యాలయానికి కూడా సక్రమంగా రావడం లేదనే ఆరోపణలున్నాయి. ఒక వైద్యురాలైతే అసలు అందుబాటులో ఉండటం లేదని సమాచారం. కానీ వీరికి నెల నెల జీతాలు మాత్రం ఠంచనుగా అందుతున్నాయి. కార్యాలయా నికి రాని, అందుబాటులో ఉండని వారికి జీతాలు ఎలా ఇస్తున్నారో తెలియని పరిస్థితి. అంతేకాదు ముఖహాజరు (ఎఫ్ఆర్ఎస్) అమలుకు సంబంధించి ఒక జూనియర్ అసిస్టెంట్ చేయాల్సిన పనికి ఏకంగా ఒక వైద్యురాలినే నియమిం చటంపై విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ తతంగం వెనుక గత డీఎంహెచ్‌వో డాక్టర్ పెంచలయ్య ఉన్నట్లు ఆరోపణలున్నాయి. ఇదిలా ఉంటే గ్రామీణ ప్రాంతాల్లో వైద్య చికిత్సలు అందించాల్సిన కొందరు వైద్యులను తీసుకువచ్చి జిల్లా కేంద్రంలోని పలు విభాగాల్లో వినియోగించుకుంటున్నట్లు కూడా విమర్శలున్నాయి.

ఐదుగురు సీసీలా...?

ఐఏఎస్ అధికారులకు కూడా ఒకరో ఇద్దరో సీసీలు ఉంటారు. అయితే గత డీఎంహెచ్‌వోకు ఏకంగా ఐదుగురు సీసీలు ఉన్నారంటే వైద్య ఆరోగ్యశాఖలో పాలన ఎంత ఇష్టారాజ్యంగా సాగుతోందో అర్థం చేసుకోవచ్చు. గిద్దలూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో, ఎపిడమాలజీ, క్షయ, ఫైలేరియా విభాగాల్లో పని చేయాల్సిన ఉద్యోగులు డీఎంహెచ్‌వోకు సీసీలుగా పనిచేస్తున్నారు. ఇంత మంది సీసీలు ఎందుకని ఎవరైనా అధికారులు ప్రశ్నిస్తే వారు తమ వద్ద పనిచేయటం లేదని గత డీఎంహెచ్‌వో చెప్పేవారని తెలిసింది. అయితే, ఎవరైనా డీఎంహెచ్‌వోను కలవా లంటే ఆ వ్యక్తుల నుంచి సదరు సీసీలు నగదు వసూలు చేసేవారనే ప్రచారం జరుగుతోంది. ఇదిలా ఉండగా జిల్లాలో వైద్యశాఖలో అక్రమ డిప్యూటేషన్ల వ్యవహారం మళ్లీ తెరపైకి వస్తోంది. పలు విభాగా ల్లోని ఆరు డిప్యూటేషన్‌పై జిల్లా కార్యాలయంలో పనిచేస్తున్నారు. కార్యాలయ పరిపాలన అధికారిగా ఎవరైనా నాన్ మెడికల్ అధికారులను నియమించాల్సి ఉంది. అయితే కుటుంబ నియంత్రణ విభాగానికి చెందిన వైద్యుడిని ఏవోగా నియమించటం కూడా విమర్శలకు తావిస్తోంది.



ముడుపులిస్తే ఏ పనైనా..!

డీఎంహెచ్‌వో కార్యాలయంలో ముడుపులు ముట్టచెబితేనే ఎలాంటి పనైనా జరుగుతుందన్న ఆరోపణలున్నాయి. గత నెలలో ఐదుగురు హెల్త్ అసిస్టెంట్ల నియామకాలను తాత్కాలికంగా చేపట్టాలని హైకోర్టు ఆదేశించగా అభ్యర్థుల నుంచి రూ.లక్షలు వసూలు చేసినట్లు తెలిసింది. అంతేకాదు కాసులిస్తే డిప్యూటేషన్లు, బదిలీలు... ఇలా ఏపనైనా అయిపోతుం దని తెలుస్తోంది. ముడుపుల వసూలు కోసమే కొందరు సీసీలు, ఉద్యోగులను నియ మించినట్లు విమర్శలు న్నాయి. ఈ నేపథ్యంలో ఆయా ఉద్యోగుల నియా మకం, వైద్యుల తీరుపై నూతన డీఎంహెచ్‌వో దృషిసారించి పరిస్థితిని చక్కదిద్దాల్సిన అవసరం ఉంది. ఇలాంటి వాటిపై దృష్టి పెట్టాలని డైరెక్టర్ ఆఫ్ హెల్త్ కూడా డీఎంహెచ్‌వోకు చెప్పినట్లు తెలిసింది. అంతేకాదు, సెలవు పెట్టవద్దని విధుల్లో ఉండాలని ఆదేశించినట్లు కూడా ఉద్యోగ వర్గాలు చెబుతున్నాయి. కాగా, తనను అక్రమంగా బదిలీ చేశారని, తనకు న్యాయం చేయాలని పూర్వ డీఎంహెచ్‌వో హైకోర్టుకు వెళ్లినట్లు సమాచారం.

ఆటోబోల్తా

- అన్నాతమ్ముళ్లకు గాయాలు



ప్రమాదంలో గాయపడిన అన్నాతమ్ముళ్లు

మనుబోలు, డిసెంబరు 25(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని జాతీయరహ దారిపై కొమ్మలపూడి క్రాస్‌రోడ్డు సమీపంలో వంతెన ముందున్న గుంతలో బుధవారం రాత్రి ఆటో బోల్తా పడింది. ఈ ప్రమా దంలో మను బోలుకు చెందిన నాగేటి ఆనంద్, ఆయన సోదరుడు నాగేటి వెంకట రమణయ్యలకు గాయాలయ్యాయి. వారిద్దనికి చికిత్స నిమిత్తం నెల్లూరుకి తరలించారు. క్రిస్మస్ పనుల నిమిత్తం అన్నాతమ్ముళ్లు ఆటోలో నెల్లూరుకు వెళ్లి తిరిగి మనుబోలుకు వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

బీసీ కమిటీలను పూర్తి చేయండి

- బీసీ సమన్వయ కమిటీ పరిశీలకుడు లక్ష్మీనారాయణ



ఆంధ్రప్రదేశ్ బీసీ సమన్వయ కమిటీ జిల్లా సమావేశంలో నాయకులు

నెల్లూరు (సాంస్కృతికం), డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి) : నెల్లూరు పార్లమెంటు నియో జకవర్గ పరిధిలోని అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా బీసీ కమిటీలను ఏర్పాటు చేయాలని, ప్రతి బీసీ కులం నుంచి ఒక కన్వీనర్‌ను ఎన్ను కోవాలని జిల్లా బీసీ సమన్వయ కమిటీ రాష్ట్ర అధికార ప్రతినిధి, జిల్లా పరిశీలకుడు ధరణికోట లక్ష్మీనారాయణ సూచించారు. నెల్లూరులోని ఓ హోట ల్‌లో బుధవారం ఆంధ్రప్రదేశ్ బీసీ సమన్వయ సంఘం జిల్లా సమావేశం జరిగింది. జిల్లాలో ఉండే 24 బీసీ కులాల ప్రతినిధులు హాజరయ్యారు. జిల్లా కమిటీ కన్వీనర్ బుధ వరపు బాలాజీ అధ్యక్షత వహించారు. లక్ష్మీ నారాయణ మాట్లాడుతూ అసెంబ్లీ నియోజక వర్గాల వారీగా కమిటీల ఎన్నిక అనంతరం మండల, గ్రామ కమిటీలను ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీసీ సమన్వ య సంఘం రాష్ట్ర కో కన్వీనర్ భాస్కర్‌గౌడ్, నాయకులు వెంకట్రావు, దుర్గంపాటి పద్మజ, విశ్రాంత న్యాయాధికారి సంజీవయ్య, ఇరగరాజు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. బీసీ కులగణన ఉద్యమానికి మద్దతు ప్రకటించారు.

రైతులకు సక్రమంగా సాగునీరు అందిస్తాం

- సోమశిల ప్రాజెక్టు కమిటీ ఛైర్మన్ వేలూరు కేశవ చౌదరి

కలువాయి, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): సోమశిల ప్రాజెక్టు పరిధిలోని చివరి ఆయకట్టు రైతులకు కూడా సక్రమంగా సాగునీరు అందించేందుకు కృషి చేస్తానని సోమశిల ప్రాజెక్టు కమిటీ ఛైర్మన్ వేలూరు కేశవచౌదరి పేర్కొన్నారు. ప్రాజెక్టు ఛైర్మన్ పదవి చేపట్టిన ఆయనను బుధవారం కలువాయి మండలంలోని సాగునీటి సంఘాల అధ్యక్షులు, తెలుగుదేశం పార్టీ నాయకులు కలసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కేశవచౌదరి మాట్లాడుతూ సోమశిల ప్రాజెక్టు పరిధిలోని రైతులకు ఎలాంటి సమస్య వచ్చినా నా దృష్టికి తీసుకువస్తే అధికారులు దృష్టికి తీసుకుపోయి వాటిని పరిష్కరిస్తానని చెప్పారు. రైతులు కూడా సాగునీటిని వృథా చేయకుండా పొదుపుగా వాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ గోనుగుంట వెంకటేశ్వర్లు నాయుడు, కలువాయి, తెలుగురాయపురం నీటి సంఘాల అధ్యక్షులు చల్లా విజయభాస్కర్‌రెడ్డి, మల్లు విజయకుమార్‌రెడ్డి, నాయకులు చల్లా రఘురామిరెడ్డి, సోమయ్య యాదవ్, జగదల్ నాయుడు పాల్గొన్నారు.

రైలు పట్టాలపై గుర్తు తెలియని మహిళ మృతదేహం

బిట్రగుంట, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): బిట్రగుంట రైల్వే సెక్షన్ పరిధిలోని బిట్రగుంట-అల్లూరురోడ్డు రైల్వే స్టేషన్ల మధ్య గుర్తుతెలియని మహిళ (35) మృతదే హాన్ని బుధవారం గుర్తించినట్లు కావలి జీఆర్పీ ఎస్ఐ రమాదేవి తెలిపారు. మంగళవారం రాత్రి నెల్లూరు వైపు వెళ్లే గుర్తుతెలియని రైల్లో నుంచి ప్రమాదవశాత్తు జారి పడి మృతిచెంది ఉండవచ్చని ఆమె తెలిపారు. మృతు రాలు గోధుమ రంగు టాప్, బులుగు, తెలుపురంగు చున్నీ, బులుగు, తెలుపు, ఆరంజ్ రంగు ప్యాం టు ధరించి ఉందని తెలిపారు. చామనచాయ శరీర రంగు కలిగి ఉందని, ముఖం గుర్తుపట్టలేనట్లుగా దెబ్బతినిం దని చెప్పారు. పోస్టుమార్టం కోసం మృతదేహాన్ని కావలి ఏరియా వైద్యశాలకు తరలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. మృతురాలి ఆచూకీ తెలిస్తే కావలి రైల్వే పోలీసుల 94406 26488 నంబరుకు తెలియచేయాలన్నారు.

రేపు ఫెన్సింగ్ జిల్లా జట్ల ఎంపిక

నెల్లూరు(విద్య), డిసెంబరు 25 (ఆంధ్ర జ్యోతి) : జిల్లా ఫెన్సింగ్ అసోసి యేషన్ ఆధ్వర్యంలో నెల్లూరులోని ఏసీ సుబ్బారెడ్డి స్టేడియంలో శుక్రవారం జిల్లా జట్ల ఎంపిక జరగనుంది. ఆ రోజు సాయంత్రం 4 గంట లకు బాల, బాలికల జట్లను ఎంపిక చేస్తా మని అసోసియేషన్ అధ్యక్షుడు పాటూరు వేణుగోపాల్‌రెడ్డి ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఆసక్తి గల క్రీడాకారులు ఫెన్సింగ్ అసోసి యేషన్ ఆఫ్ ఇండియా ఐడీ కార్డు, ఆధార్, పుట్టినతేదీ ధ్రువీకరణ పత్రం, క్రీడా సామగ్రి తో హాజరు కావాలన్నారు. ఎంపికైన జట్లు జనవరిలో కాకినాడలో జరిగే రాష్ట్ర పోటీలకు జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహిస్తాయని తెలిపారు.

30 నుంచి ఫిజికల్ టెస్ట్‌లు

- పోలీసు పరేడ్ మైదానంలో ట్రాక్‌ల ఏర్పాటు
- ఈవెంట్‌లను పర్యవేక్షించనున్న డీఎస్పీలు
- జిల్లాలో హాజరుకానున్న 4600 మందికిపైగా అభ్యర్థులు

నెల్లూరు(క్రైం), (ఆంధ్రజ్యోతి): కానిస్టేబుళ్ల పోస్టుల కోసం ప్రిలిమనరీ పరీక్షల్లో అర్హత సాధించిన అభ్యర్థులకు ఈనెల 30 నుంచి పోలీ సు పరేడ్ మైదానంలో ఫిజికల్ టెస్ట్‌లు నిర్వ హించనున్నారు. జిల్లా ఎస్పీ జీ కృష్ణకాంత్ ఆధ్వ ర్యంలో ఈ టెస్ట్‌లు నిర్వహించనున్నారు. 2023 జనవరి 22న వైసీపీ ప్రభుత్వం కానిస్టేబుళ్ల పోస్టుల భర్తీకి ప్రిలిమినరీ పరీక్షను నిర్వహిం చింది. కొద్దిరోజులకే ఫలితాలు విడుదల చేసినా, ఫిజికల్ టెస్ట్‌లు నిర్వహించలేదు. కూటమి ప్రభు త్వం ఏర్పడిన నెలల వ్యవధిలోనే ఫిజి కల్ టెస్ట్ లు నిర్వహిస్తున్నది. జిల్లాలో గతంలో 20,352 మంది ప్రిలిమినరీ పరీక్షలకు హాజరు కాగా, వా రిలో 4600 మందికిపైగా అర్హత సాధించారు.

ట్రాక్‌ల ఏర్పాటు

కానిస్టేబుల్ అభ్యర్థులకు నిర్వహించే ఫిజికల్ టెస్ట్‌ల కోసం నగరంలోని పోలీసు పరేడ్ మైదా నంలో రన్నింగ్, హైజంప్, లాంగ్‌జంప్‌లకు సం బంధించిన ట్రాక్‌లను ఏర్పాటు చేశారు. ఫిజి కల్ టెస్ట్‌ల్లో ఒక్కో ఈవెంట్‌ను ఒక్కొక్క డీఎస్పీ పర్యవేక్షించ నున్నారు. మూడు రోజుల నుంచి ఏఆర్ అధికారులు, సిబ్బంది దగ్గరుండి ఏర్పా ట్లను పర్యవేక్షిస్తున్నారు. జనవరి 8 నాటికి ఫిజి కల్ టెస్ట్‌లు పూర్తయ్యే అవకాశం ఉందని అధి కారులు వివరించారు.



పోలీసు పరేడ్ మైదానం సిద్ధం చేసిన రన్నింగ్ ట్రాక్

16 మంది పేకాటరాయుళ్ల అరెస్టు

- రూ.1.57 లక్షల నగదు, 16 సెల్‌ఫోన్ల స్వాధీనం



పట్టుబడిన పేకాట రాయుళ్లతో పోలీసులు

మనుబోలు, డిసెంబరు 25 (ఆన్‌లైన్): మండలంలోని శివారు ప్రాంతంలో బుధవారం పేకాట స్థావరంపై నెల్లూరు నుంచి స్పెష ల్ పార్టీ పోలీసులతోపాటు, పొదల కూరు, వెంకటాచలం, మనుబోలు స్టేషన్ల సీఐలు, ఎస్ఐలు సంయు క్తంగా దాడులు చేశారు. గొట్లపా ళెం-ఇస్లాంపేట ప్రాంతాల మధ్య అటవీప్రాంతంలో పేకాట నిర్వహి స్తున్నట్లు ముందస్తు సమాచారం రావడంతో ఈ దాడులు చేశారు. ఈ దాడుల్లో 16మంది పేకాటరాయుళ్లను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి 16 సెల్‌ఫోన్లు, రూ. 1.57లక్షల నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ. శివరాకేష్ తెలిపారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

మాజీ ప్రధాని వాజ్‌పేయికి ఘన నివాళులు



కావలిటౌన్: వాజ్‌పేయి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న బీజేపీ శ్రేణులు

కావలిటౌన్, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): పట్టణంలో బుధవారం మాజీ ప్రధాని వాజ్‌పేయి శత జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు బ్రహ్మానందం అధ్యక్షతన జరిగిన వేడుకల్లో నేతలు పాల్గొని వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో రాష్ట్రకమిటీ సభ్యుడు భరత్‌కుమార్, ఏపీ జీఎస్టీ బోర్డు మెంబరు అమరా సుబ్బారావు, వీవీ రంగారెడ్డి, మాధవి, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

● బిట్రగుంట : నేటి యువతకు ఆదర్శమూర్తి మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్‌పేయి అని బీజేపీ మండల అధ్యక్షుడు నూకసాని శ్రీనివాసయాదవ్ అన్నారు. బోగోలులోని బీజేపీ కార్యాలయంలో బుధవారం వాజ్‌పేయి శతజయింతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో మండల మహిళా అధ్యక్షురాలు నూకసాని రాజ్యలక్ష్మి, నాయకులు గుర్రం వెంకటేశ్వర్లు, ప్రసూనాంబ, పసుపులేటి సూరిబాబు, సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

● దుత్తలూరు(ఉదయగిరి) : మండలంలోని నర్రవాడ గ్రామంలో బుధవారం మాజీ ప్రధాని అటల్‌బిహారీ వాజపేయి శత జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల కన్వీనర్ చుండి హరిగోపాల్‌రెడ్డి, కిసాన్‌మోర్చా జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు మేకపాటి మాల్యాద్రినాయుడు, నాయకులు లెక్కల వెంకట్‌రెడ్డి, పెసల కృష్ణ, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

● ఉదయగిరి: స్థానిక బీజేపీ కార్యాలయంలో బుధవారం మాజీ ప్రధాని అటల్‌బిహారీ వాజపేయి శత జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు ఆవుల రోశయ్య యాదవ్, చల్లా సుబ్బరత్నం, దుర్గయ్య, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

రాళ్లపాడు చివరి ఆయకట్టు వరకు నీరిస్తాం

● ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు

లింగసముద్రం, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): రాళ్లపాడు ప్రాజెక్టు ఆయకట్టు చివరి భూముల వరకు సాగు నీరు అందజేస్తామని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు తెలిపారు. బుధవారం సాయంత్రం ఆయన రాళ్లపాడు ప్రాజెక్టును సందర్శించి కుడి కాలువ తూము వద్ద జరుగుతున్న నీటి సరఫరాను పరిశీలించారు. ఈ సందర్భంగా కాలువలో ఎంతమేర నీరు ప్రవహిస్తున్నదీ అధికారులతో, మెకానిక్ నిపుణులు షేక్ షమీంబాషాతో మాట్లాడారు. రైతులెవరూ సాగునీటి కోసం ఆందోళన చెందాల్సిన పని లేదన్నారు. రైతులకు నిరంతరం నీరందించేందుకు కృషి చేస్తామన్నారు. అలాగే కాలువలో నీటి సరఫరా జరగకుండా రైతులు అడ్డుకట్టలు వేయవద్దని చెప్పారు. రైతులు కాలువలో అడ్డుకట్టలు వేయకుండా అధికారులు పర్యవేక్షించాలని ఆదేశించారు. అలాగే రైతులు కూడా చివరి ఆయకట్టు వరకు నీరు చేరేలా అధికారులకు సహకరించాలని కోరారు. కాలువలో ఇంజన్లు ఏర్పాటు చేసినా, అడ్డుకట్టలు వేసినా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఈఈ ఎం వెంకటేశ్వర్లు, ఏఈ చంద్రమౌళి, టీడీపీ నాయకులు సోంపల్లి మనోహర్, మద్దెల రామారావు, అడపా రంగయ్య, బింకం శేషయ్య, గాలంకి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

అసత్య ప్రచారాలు నమ్మొద్దు

లింగసముద్రం, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): రాళ్లపాడు రైతులకు సాగునీరు అందించే క్రమంలో వస్తున్న వదంతులను నమ్మొద్దని, కందుకూరు నియోజకవర్గ ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుని విశ్వసించడం మన బాధ్యత అని జిల్లా జనసేన నాయకుడు కొణిదెన శ్రీనివాసులు బుధవారం ఒక ప్రకటనలో రైతులకు విజ్ఞప్తి చేశారు. కుడికాలువ గేటు మరమ్మతుల కోసం ఎమ్మెల్యే తన సొంత నిధులు ఖర్చు చేసి ఆయకట్టు రైతులకు నీరు అందించేందుకు శతవిధాలా ప్రయత్నించారని, నిద్రహారాలు మాని రేయింబవళ్లు ప్రాజెక్టు వద్దనే రైతులతోపాటు జాగారం చేసిన విషయం రైతులు మర్చిపోకూడదన్నారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో గేట్లుకు గ్రీజు పూసిన దాఖలాలు లేవని, ప్రాజెక్టును చేపల చెరువుగా వాడుకున్నారని మండల జనసేన అధ్యక్షుడు అంగులూరి నరసింహరావు విమర్శించారు. ఎమ్మెల్యేపై విమర్శలు చేయడం తగదన్నారు.

ఎమ్మెల్యే దగుమాటి పరామర్శ

కావలి, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): కావలి రూరల్ మండలం లక్ష్మీపురం గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్త మద్దులూరి రవి అనారోగ్యంతో ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటుండగా బుధవారం ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి ఆయన్ను పరామర్శించారు. అదేగ్రామంలో టీడీపీ సభ్యుడు పెద్దినేని వెంకటసుబ్బయ్య ఉత్తర క్రియల్లో పాల్గొని, కుటుంబ సభ్యులను పరామర్శించారు. కావలి పుల్లారెడ్డినగర్‌లో సమాధి యశోదమ్మ ఉత్తర క్రియల్లో పాల్గొని నివాళులు అర్పించారు.

సంగం పీఏసీఎస్‌కి యూరియా సరఫరా



సంగం సొసైటీకి సరఫరా అయిన యూరియాను గోడౌన్‌లో నిల్వ చేస్తున్న సిబ్బంది

సంగం, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): స్థానిక ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం (పీఏసీఎస్)కు బుధవారం 445 బస్తాల యూరియా సరఫరా అయింది. రైతులు సద్వియోగం చేసుకోవాలని సెక్రటరి దస్తగిరి తెలిపారు. త్వరలో కాంప్లెక్స్ ఎరువులు కూడా తెప్పిస్తామని తెలిపారు.

●అల్లూరు: రైతులకు అందుబాటులో యూరియా ఉంచామని అల్లూరు పడమర పీఏసీఎస్ సీఈవో రాధయ్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. యూరియాకు డిమాం డ్ ఉందని రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. తమ పీఏసీఎస్ పరిధిలోని అల్లూరుతోపాటు ఇస్కపల్లి, సింగపేటల్లో యూరియా అందుబాటులో ఉందన్నారు.

బోరుకు మోటారు ఏర్పాటు

వలేటివారిపాలెం, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని అయ్యవారిపల్లె గ్రామ సచివాలయంలో ప్రభుత్వం వేసిన బోరుకు గ్రామస్థులు బుధవారం మోటారు ఏర్పాటుచేశారు. బోరుకు మోటారు లేక సవాలయానికి వచ్చే ప్రజలు పడుతున్న ఇబ్బందులను స్థానిక ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన ఆదేశాల మేరకు మోటారు ఏర్పాటు చేసినట్లు గ్రామస్థులు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు వేమూరి రాజా, యల్లంపల్లి భరత్‌కుమార్, పాలేటి రవి, పాలేటి కొండయ్య, మంచాల పెదకొండయ్య, మంచాల మాలకొండ్రాయుడు మంచాల మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.



కావలి: మతపెద్దలతో కలిసి కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే కృష్ణారెడ్డి



కందుకూరు: క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ఇంటూరి

ఊరూరా క్రిస్మస్ వేడుకలు

కావలిటౌన్, డిసెంబరు 25(ఆంధ్రజ్యోతి) : క్రీస్తు మార్గం సన్మార్గమని ఎమ్మెల్యే డీవీ కృష్ణారెడ్డి పేర్కొన్నారు. బుధవారం క్రిస్మస్‌ను పురస్కరించుకుని ఆయన పట్టణ పరిధిలోని అన్ని చర్చిలకు వెళ్లి ప్రార్థనల్లో పాల్గొని, కేక్‌కట్ చేశారు. పట్టణంలో ప్రధానమైన తెలుగు బాప్టిస్ట్ చర్చిలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. సదరన్ తెలుగు బాప్టిస్ట్ చర్చి, ఇందిరా నగర్‌లోని షారోమ్ ప్రార్థనామందిరం, క్రిస్టియన్‌పేటలోని చర్చి ఆఫ్ క్రైస్ట్, సొసైటీకాలనీలోని హోరేబు ప్రార్థనామందిరంలో, సత్యసువార్తిక మందిరంలో వేడుకలు ఘనంగా జరిగాయి.

● జలదంకి : క్రిస్మస్‌ను మండలంలోని క్రైస్తవులు బుధ వారం ఘనంగా జరుపుకున్నారు. అన్ని గ్రామాలలోని చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి. ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పంపిన స్వీటుబాక్సును కాకర్ల ట్రస్టు సభ్యులు పాస్టర్లకు అందచేశారు.అలాగే మాజీ ఎమ్మెల్యే వంటేరు కూడా బ్రాహ్మణ క్రాక పంచాయతీలోని అన్ని చర్చిలకు కేక్ బాక్సులు పంపగా, సర్పంచు ఇండ్ల సుధాకర్ పాస్టర్లకు అందచేశారు.

● కొండాపురం : క్రిస్టమస్‌ను బుధవారం మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో ఘనంగా జరుపుకున్నారు. చర్చిలకువెళ్లి ప్రార్థనలు చేశారు. క్రీస్తు బోధనలను పాస్టర్లు భక్తులకు వినిపించారు. కేకు కట్‌చేసి అందరికీ పంచిపెట్టారు. ప్రార్థనల అనంతరం ప్రతి చర్చి వద్ద అన్నదానం చేశారు.

● బిట్రగుంట : బోగోలు హోలీఫ్యామిలీ చర్చిలో బుధవారం ఏర్పాటు చేసిన పశువుల పాకలో బాలయేసుని జననం సెట్టింగ్ ఎంతగానో ఆకట్టుకుంది, తిప్ప బాడన్‌పేటలోని సెంటనరీ తెలుగు బాప్టిస్టు చర్చి సంఘ కాపరి కే. పోలయ్య ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో గూడూరుకు చెందిన రెవరెండ్ డాక్టర్ ఊల దానియేలు రవికుమార్ ముఖ్య ప్రసంగీకులుగా హాజరయ్యారు. చరిత హార్డ్‌వేర్ అధినేత కృష్ణారెడ్డి అందచేసిన కేక్‌ను కట్ చేసి పంపిణీ చేశారు. అనంతరం పేదలకు దుస్తులు, భోజనం పంపిణీ చేశారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు గొడేటి బాబు, నాగేశ్వరావు, చల్లా జోషి, విజయభాస్కర్ తదితరులు పాల్గొన్నారు. కాగా, బోగోలు మండలం అల్లిమడుగు సంఘం వాస్తవ్యులు సముద్రాల దావీదు తల్లి లక్ష్మమ్మ జ్ఞాప కార్థం ఆమె మనుమడు తమ్మిశెట్టి హరిబాబు ఆదరణ కేంద్రంలోని వ్యాధి గ్రస్థులకు దుస్తులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కుటుంబ సభ్యులు ప్రవీన్‌రాంబాబు, మేరి, రాశిసెల్వీ, యేసేబు, విజయ్, పాల్గొన్నారు.



ఆత్మకూరు : బాప్టిస్ట్ చర్చిలో సందేశమిస్తున్న పాస్టర్ డానియల్



ఉదయగిరి: చర్చిలో సందేశాన్నిస్తున్న పాస్టర్ సుధీర్‌కుమార్

● అల్లూరు : అల్లూరులోని రక్షణసైన్యం, బాప్టిస్టు, గ్రేస్‌మినిస్ట్రీస్ చర్చిల్లో దైవసందేశకులు క్రీస్తు జన్మదిన ఘట్టాన్ని భక్తులకు వివరించారు. ఈ సందర్భంగా ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

● కందుకూరు : క్రిస్మస్ పర్వదినాన్ని కందుకూరు పట్టణం, పరిసర గ్రామాలలో బుధవారం వైభవంగా జరుపుకున్నారు. పట్టణంలోని జేడీ బీఎం టౌన్ చర్చి, సంతోష్‌నగర్, విక్కిరాలపేట రోడ్డు, ప్రకాశం కాలనీ, ఆదిఆంధ్రకాలనీ, ఉప్పుచెరువు, శ్రీనగర్ కాలనీ, బృందావనం తదితర చర్చిలలో క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. పట్టణంలోని 25వ వార్డు ప్రశాంతినగర్ ప్రార్థనా మందిరంలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ఉప్పుటూరి శ్రీనివాసరావులు పాల్గొన్నారు. చర్చిలో కేకు కట్‌చేసి క్రైస్తవులకు శుభాకాంక్షలు తెలిపారు.

● లింగసముద్రం : మండలంలో క్రిస్మస్ వేడుకలు క్రైస్తవులు ఘనంగా జరుపుకున్నారు. సింగరపాలెం, లింగసముద్రం, పెద్దపవని, చినపవని, మొగిలిచర్ల, పెంట్రాల, జంపాలవారి పాలెం, వీఆర్‌కోట తదితర గ్రామాల్లోని చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు

● వలేటివారిపాలెం : మండలంలో పోకూరు, కళవళ్ల, నూకవరం, బడేవారిపాలెం, నలదలపూరు, శాఖవరం, వలేటివారిపాలెం, పోలినేనిపాలెం తదితర గ్రామాల్లో బుధవారం క్రిస్మస్ వేడుకలు వైభవంగా జరిగాయి. ప్రార్థనా మందిరాలలో క్రైస్తవులు సామూహిక ప్రార్థనలు చేశారు. అనంతరం అన్నదానం, మహిళలకు చీరలు అందజేశారు.

● ఆత్మకూరు : నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో బుధవారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఆత్మకూరు పట్టణంలోని క్రిస్టియన్ పేటలో సెంటినరీ తెలుగుబాప్టిస్టు చర్చి, సెంట్రల్ తెలుగు బాప్టిస్టు చర్చి, సియోన్ ప్రార్థనా మందిరం, రోమన్ క్యాథలిక్ చర్చి, సెయింట్ థెరిస్సా చైల్డ్‌జోసఫ్, సెయింట్ మేరీస్ చర్చిలు క్రైస్తవులతో కిటకిటలాడాయి. పాస్టర్లు క్రిస్మస్ సందేశాన్ని వినిపించారు. అనంతరం పేదలకు వస్త్రాలను బహూకరించారు. ఆత్మకూరు మండలంలోని చెర్లోయడవల్లి, వెన్నవాడ, వెంకట్రావు పల్లి, బి.చిరువెళ్ళ, అనంతసారం మండలం కామిరెడ్డిపాడు తదితర గ్రామాల్లోని చర్చిల్లో క్రైస్తవులు సామూహిక ప్రార్థనలు చేశారు.

● సంగం : మండలంలోని అన్ని గ్రామాల్లో బుధవారం క్రిస్మస్ పండగను ఘనంగా జరుపుకున్నారు. చర్చిల్లో క్రిస్మస్ కేక్‌ను కట్ చేశారు. అనంతరం ప్రార్థనలు చేశారు. పెద్దలు, సంగం మండలంలోని వంగల్లు, దువ్వూరు, అన్నారెడ్డిపాళెం, కోలిమెర్ల, తరుణవాయి, సంగంలోని తిరుమన తిప్ప ఎస్టీకాలనీలోని, ఆనకట్ట దళితవాడలోని చర్చిల్లో ప్రార్థనలు చేశారు. పాస్టర్లు ఏస్తుక్రీస్తు గురించి వివరించారు.

●అనంతసాగరం : సోమశిల, అనంతసాగరం, రేవూరు, పాతదేవరాయపల్లి, చికలకలమర్రి, బొమ్మవరం, కొత్తపల్లి గ్రామాల్లో బుధవారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా చర్చిలలో ప్రార్థనలు చేసి శుభాకాంక్షలు తెలిపారు.

● ఏఎస్ పేట: అనుమసముద్రం గ్రామంలోని చర్చితో పాటు రాజవోలు, హసనపురం తదితర గ్రామాలలో బుధవారం ఘనంగా క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. రాజవోలు చర్చిలో పాస్టర్ పి సుధీర్ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

● చేజర్ల, డిసెంబరు25 (ఆంధ్రజ్యోతి): మండలంలోని చేజర్ల, ఆదురుపల్లి, మడపల్లి, గొల్లపల్లి, ఏటూరు తదితర గ్రామాలలోని చర్చిలలో క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. చేజర్లలో జరిగిన క్రిస్మస్ వేడుకలలో మండల టీడీపీ అధ్యక్షుడు రావి లక్ష్మీనరసారెడ్డి, మైనారిటీ నాయకులు షేక్ సిరాజుద్దీన్ పాల్గొని క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు.

● మర్రిపాడు : క్రిస్మస్ సందర్భంగా బుధవారం మండలంలోని పలు గ్రామాల్లో క్రైస్తవులు చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఏసు పుట్టుక గురించి భక్తులకు పాస్టర్లు వివరించారు.

●ఉదయగిరి : మండలంలోని పలు గ్రామాల్లో బుధవారం క్రిస్మస్ వేడుకలను క్రైస్తవులు ఘనంగా నిర్వహించారు. ఉదయగిరి పట్టణంతోపాటు మండలంలోని గండిపాళెం, వెంగళరావునగర్, గుడినరవ, అప్పసముద్రం, దాసరిపల్లి, కృష్ణంపల్లి, సర్వరాబాదు, ఆర్లపడియ, అయ్యవారిపల్లి, చెరువుపల్లి, పుల్లాయపల్లి, బండగానిపల్లి, మాసాయిపేట, కొండాయపాళెం తదితర గ్రామాల్లోని చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు చేపట్టి కేక్‌లు కట్ చేసి సంబరాలు జరుపుకొన్నారు. గండిపాళెం చర్చికి మండల పరిషత్ ఉపాధ్యక్షుడు గుంటుపల్లి మాలకొండయ్యచౌదరి, మాజీ ఎంపీటీసీ పాముల రమణయ్యలు మిఠాయిలు అంజేశారు. ఈ సందర్భంగా ఆయా చర్చిల్లో పాస్టర్లు బైబుల్ సందేశాన్నిచ్చారు.

● దుత్తలూరు: మండలంలోని దుత్తలూరు, నర్రవాడ, రాచవారిపల్లి, నందిపాడు, కొత్తపేట, ఏరుకొల్లు, సోమలరేగడ, బ్రహ్మేశ్వరం, లక్ష్మీపురం తదితర గ్రామాల్లో బుధవారం క్రిస్మస్ వేడుకలను వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి కేక్‌లు కట్ చేశారు. పాస్టర్లు బైబుల్ సందేశాన్నిచ్చారు.

● వరికుంటపాడు (ఉదయగిరి రూరల్) : మండలంలో బుధవారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. వరికుంటపాడు, కాకొల్లువారిపల్లి, తిమ్మారెడ్డిపల్లి, తూర్పురొంపిదొడ్ల, విరువూరు, ఎన్.కృష్ణంరాజుపల్లి, ఎన్.కొండాయపాళెం, పెద్దిరెడ్డిపల్లి, తోటలచెరువుపల్లి, జీ.కొత్తపల్లి, పాపన్నగారిపల్లి, గువ్వాడి, జడదేవి, తూర్పుచెన్నంపల్లి, కనియంపాడు, తూర్పు బోయమడగల, జంగంరెడ్డిపల్లి తదితర గ్రామాల్లోని చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కాగా, ఎమ్మెల్యే కాకర్ల సురేష్ తరపున చర్చిలకు మిఠాయిలు అందజేసిన టీడీపీ నాయకులు ప్రార్థనల్లో పాల్గొన్నారు.

● సీతారామపురం : మండల పరిధిలోని పలు గ్రామాలలో క్రిస్మస్ వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. చర్చిలలో క్రైస్తవులు ప్రార్థనలు చేశారు. ఎస్ఆర్ నగర్ చర్చిలో జరిగిన ప్రార్థనల్లో జిల్లా బీసీ సెల్ కార్యనిర్వాహక అధికార ప్రతినిధి తురక వెంకటేశ్వర్లు పాల్గొని భక్తులకు స్వీట్స్ పంచిపెట్టి శుభాకాంక్షలు తెలిపారు.

క్రికెట్ టోర్నీ విజేతలకు బహుమతులు

మండల కేంద్రమైన సీతారామపురం పాలెం యువత క్రిస్మస్ సందర్భంగా బుధవారం క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. ఉదయగిరి నియోజకవర్గ జనసేన పార్టీ నాయకుడు భోగినేని కాశీరావు ముఖ్య అతిథిగా పాల్గొని విజేతలకు బహుమతులు అందజేసి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భోగినేని కాశీ(గాంధీ), తోట మనోజ్, నవీన్, మాల్యాద్రి, ఏడుకొండలు పాల్గొన్నారు.



వరికుంటపాడు : క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న టీడీపీ నాయకులు



బిట్రగుంట : రోగులకు వస్త్రాలు పంపిణీ చేస్తున్న హరిబాబు

శ్మశానం రహదారి పరిశీలన

సీతారామపురం, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): మండలంలోని సీతారామపురం గ్రామ పంచాయతీలో శ్మశాన రహదారి సౌకర్యం లేక అవస్థలు పడుతున్నారు. ఈ సమస్యను గ్రామస్థులు బుధవారం ఉదయగిరి నియోజకవర్గ జనసేన పార్టీ నాయకుడు భోగినేని కాశీరావు దృష్టికి తీసుకువెళ్లడంతో స్పందించిన ఆయన శ్మశానాన్ని, రహదారులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం కాశీరావు మాట్లాడుతూ సమస్యను ఎమ్మెల్యే కాకర్ల సురేష్, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ దృష్టికి తీసుకువెళ్లి శ్మశాన వాటికకు వెళ్లేందుకు అవసరమైన బ్రిడ్జితో పాటు శాశ్వత రహదారి ఏర్పాటుకు ప్రయత్నం చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి ప్రధాన కార్యదర్శి పిడుగు రమేష్, జనసేన నాయకుడు భోగినేని కాశీరత్తయ్య, మైనారిటీ నాయకులు పెద్ద గౌస్, డాక్టర్ ఖలీల్, తదితరులు పాల్గొన్నారు.

భూముల రీసర్వేపై అవగాహన



రీసర్వే గురించి తెలియజేస్తున్న తహసీల్దార్ సీతామహలక్ష్మి

లింగసముద్రం, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని వీఆర్ కోట గ్రామాన్ని భూముల రీసర్వే పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసినట్టు తహసీల్దార్ ఎస్ సీతామహలక్ష్మి తెలిపారు. బుధవారం ఆమె గ్రామంలో భూముల రీసర్వే గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరి భూములను రీసర్వే చేసి రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు వి మాల్యాద్రి, బి కొండపనాయుడు, ముప్పరాజు లక్ష్మీనరసింహం తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛంద సేవకుడికి సత్కారం



ఖాదర్‌బాషా దంపతులను సత్కరిస్తున్న స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు

కావలి టౌన్, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి) : స్వచ్ఛంద సంస్థల ఐక్యవేదిక గౌరవాధ్యక్షుడు, విశ్రాంత వసతిగృహ సంక్షేమాధికారి ఖాదర్ బాషా-చాంద్‌బేగం దంపతుల 50 వివాహ వార్షికోత్సవం సందర్భంగా స్వచ్ఛంద సంస్థల నేతలు వారిని ఘనంగా సత్కరించారు. బుధవారం వేదిక కార్యాయంలో జరిగిన వేడుకల్లో వారిచే కేక్‌కట్ చేయించి, పూల మాలలు, శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థల నాయకులు సురేంద్ర, ప్రసాదరావు, సయ్యద్ ఘనీబాష తదితరులు పాల్గొన్నారు.

ఈ దారిలో నడిచేదెలా..?



బురదమయంగా బీసీ కాలనీ రోడ్డు

అనంతసాగరం, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): స్థానిక బీసీ కాలనీ రహదారి అధ్వానంగా మారింది. చినుకులు పడితే చిత్తడిగా మారి కాలనీ వాసులు ఇబ్బందులు పడుతున్నారు. గతంలో సిమెంటు రోడ్డు వేసి మురికి కాలువ నిర్మించలేదు. దీంతో వర్షం నీరు బయటకు వెళ్లే మార్గం లేకుండా పోయింది. ఇదిలా ఉంటే కొందరు ఇళ్లలోని వ్యర్థనీరు రోడ్డుపై వదిలేస్తుండడంతో దుర్గంధం వెదజల్లుతోంది. ఈదారి గుండా రెండు పాఠశాలల విద్యార్థులు రోజూ వెళ్తూ వస్తుంటారు. సమస్య పరిష్కరించాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

సాగునీటి డిమాండ్ తగ్గిన వెంటనే గేటు తొలగిస్తాం

● వెంకటేశ్వర్లు, రాళ్లపాడు ప్రాజెక్టు డీఈఈ



లింగసముద్రం, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): ఆయకట్టు రైతుల సాగునీటి డిమాండ్ తగ్గిన వెంటనే రాళ్లపాడు ప్రాజెక్టులో దెబ్బతిన్న కుడి కాలువ గేటును తొలగించేందుకు చర్యలు తీసుకుంటామని ప్రాజెక్టు డీఈ ఎం వెంకటేశ్వర్లు చెప్పారు. ప్రస్తుతం రైతులకు ఇబ్బందులు లేకుండా నీటి సరఫరా చేస్తున్నామన్నారు. రైతులు కూడా దిగువకు నీరు పారేలా సహకరించాలని కోరారు.

ఈ వారం అతిథి

? రాళ్లపాడు ప్రాజెక్టు కుడి కాలువలో ఎన్ని క్యూసెక్కుల నీరు ప్రవహిస్తోంది.

! కుడి కాలువలోని గేటు పరిమాణాన్ని బట్టి 165 క్యూసెక్కులు నీరు ప్రవహిస్తోంది.

? కుడి కాలువలోని నీరు ఏ గ్రామం వరకు వెళ్లింది.

! వెంకంపేట బ్రాంచ్ కాలువ చివరి వరకు నీరు వెళ్లింది.

? గేటు తొలగింపునకు చర్యలు ఎప్పుడు తీసుకుంటారు.

! రైతులకు సాగునీటి సరఫరా డిమాండ్ తగ్గిన వెంటనే దెబ్బతిన్న గేటుని తొలగించేందుకు పూర్తిస్థాయిలో చర్యలు తీసుకుంటాము.

న్యూస్ బాక్స్

రేపు కందుకూరులో జాబ్‌మేళా

కందుకూరు, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): స్థానిక ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో శుక్రవారం మెగా జాబ్ మేళా నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ కె. మస్తానయ్య ఓ ప్రకటనలో తెలిపారు. ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ సౌజన్యంతో నిర్వహిస్తున్న ఈమేళాలో ఇండోసోల్ సోలార్ ప్రైవేట్ లిమిటెడ్, అమర్‌రాజా బ్యాటరీస్, పానసోనిక్ లైఫ్ సొల్యూషన్స్ లిమిటెడ్ కంపెనీలు పాల్గొంటాయన్నారు. నిరుద్యోగులు ఈమేళాను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆధార్‌తో లింక్ అయిన మొబైల్ నెంబరు, ఆధార్‌జిరాక్స్, బయోడేటా తీసుకుని రావాలని స్కిల్ డెవలప్‌మెంట్ జిల్లా ఆఫీసర్ షేక్ అబ్దుల్ ఖయూమ్ తెలిపారు.

ఉపకరణాలను సద్వినియోగం చేసుకోండి

కందుకూరు, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): కేంద్రప్రభుత్వరంగ సంస్థ అలిమ్కో 60ఏళ్లు నిండిన వృద్ధులకు అవసరమైన వినికిడి యంత్రాలు, వీల్‌చైర్స్, చేతికర్రలు ఉచితంగా అందజేస్తుందని వాటిని అర్హులు సద్వినియోగం చేసుకోవాలని సక్షమ్ ప్రతినిధి చెన్నా రామాంజనేయులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అవసరమైన వారు తమ ఆధార్‌కార్డు, రేషన్‌కార్డులను సెల్:99493 34606 నెంబరుకు గురువారం సాయంత్రంలోగా వాట్సాప్ చేయాలని పేర్కొన్నారు.

నేడు సీపీఐ శతాబ్ది ఉత్సవాలు

కందుకూరు, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): భారత కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించి వందేళ్లు పూర్తవుతున్న సందర్భంగా గురువారం కందుకూరులో సీపీఐ శత వార్షికోత్సవ సభ, భారీ ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు ఆపార్టీ జిల్లా సహాయ కార్యదర్శి పోకూరి మాలకొండయ్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని ఓవీ రోడ్డులో ఉన్న చౌడారెడ్డి స్థూపం వద్ద నుంచి ఉదయం 10 గంటలకు ప్రదర్శన ప్రారంభమవుతుందని, పోస్టాఫీసు సెంటర్, ఎన్టీఆర్ సర్కిల్, అంకమ్మ దేవాలయం మీదుగా విక్కిరాలపేటరోడ్డులోని సభావేదిక వరకు ర్యాలీ జరుగుతుందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు, కార్యకర్తలు, సానుభూతిపరులు, ప్రజాస్వామికవాదులు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

నిరసన సభను జయప్రదం చేయాలి



సమావేశంలో పాల్గొన్న వివిధ సంఘాల నేతలు

కావలి,డిసెంబరు25(ఆంధ్రజ్యోతి): అంబేడ్కర్‌పై హోంమంత్రి అమిత్‌షా చేసిన వాఖ్యలను ఖండిస్తూ శుక్రవారం ఉదయం కావలిలో జరిగే నిరసన సభను జయప్రదం చేయాలని పలు దళిత, ప్రజాసంఘాలు, రాజకీయ పార్టీల నాయకులు పిలుపునిచ్చారు. వెంగళరావునగర్‌లోని ఓ ప్రైవేట్ కళాశాలలో బుధవారం మాలమహానాడు, అంబేడ్కర్ యువసేన, ఎమ్మార్పీఎస్, బీసీ ఐక్యతా, సమతా సైనికదళ్, బుద్ద విహార్, ముస్లింమైనార్టీ, దూదేకుల, సంఘాలు, కమ్యూనిస్ట్, కాంగ్రెస్ పార్టీలు పీడీఎస్‌యూ, బీటీపీ విద్యార్థిసంఘాలు, విరసం, జనప్రకాషిణీ, ఉపాధ్యాయ సంఘాల నాయకులు సమావేశమయ్యారు. వారు మాట్లాడుతూ రాజ్యాంగాన్ని రాసిన అంబేడ్కర్‌పై అమిత్‌షా అనుచిత వాఖ్యలు చేయటం దారుణమన్నారు. ఆయన్ను మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేస్తూ నిరసన సభ నిర్వహించనున్నట్లు తెలిపారు.

నెల్లూరు సిటీ

రూరల్, కోవూరు, సర్వేపల్లి



క్రిస్మస్ వేడుకల్లో మంత్రి నారాయణ, అజీజ్ తదితరులు



బిషప్ చర్చిలో క్రిస్మస్ వేడుకలకు తరలివచ్చిన భక్తులు



క్రిస్మస్ సందర్భంగా సంతపేటలో ఆకట్టుకుంటున్న నౌక

ఘనంగా క్రిస్మస్

● ఆర్‌సీఎం చర్చిలో మంత్రి నారాయణ ప్రార్థనలు

నెల్లూరు (సాంస్కృతికం), డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి) : క్రిస్మస్ పండుగను నగరంలోని క్రైస్తవులు బుధవారం ఘనంగా జరుపుకున్నారు. అన్ని ప్రాంతాల్లోని చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి. 13వ డివిజన్ యనమలవారి దిన్నెలోని ఆర్‌సీఎం చర్చిలో జరిగిన ప్రార్థనల్లో మున్సిపల్ మంత్రి పొంగూరు నారాయణ పాల్గొని కేక్ కట్ చేసి చిన్నారులకు పంచి పెట్టారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ గత ప్రభుత్వం చేసిన తప్పి దాల వల్ల రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అధ్వానంగా ఉందని, రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల నుంచి బయటపడే విధంగా చూడాలని ఏసు ప్రభువును కోరుకున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో వక్ఫ్‌బోర్డు రాష్ట్ర చైర్మన్ అబ్దుల్ అజీజ్, నగర డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్ యాదవ్, మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ టీ అనురాధ పాల్గొన్నారు.

వెంగళరావు నగర్‌లో..

నెల్లూరు రూరల్(ఆంధ్రజ్యోతి) : నగరంలోని 32వ డివిజన్ వెంగళరావు నగర్ పార్కు సమీపంలో క్రిస్మస్ వేడుకలు జరిగాయి. మాజీ కార్పొరేటర్ స్వర్ణ వెంకయ్యతో కలిసి, విజయ డెయిరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి పాల్గొని పేదలకు అన్నదానం చేసి దుస్తులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు ఉదయగిరి నరసింహులు గౌడ్, స్వర్ణ ప్రసాద్, నవీన్, దార్ల రమేష్, పాశం శ్రీనివాసులు పాల్గొన్నారు.



బిషప్ చర్చిలో కొవ్వొత్తులు వెలిగిస్తున్న యువతులు



పేదలకు వస్త్రాలు అందచేస్తున్న విజయ డెయిరీ చైర్మన్ కొండ్రెడ్డి



బుచ్చిలోని ఓ చర్చిలో ప్రార్థన చేస్తున్న క్రైస్తవులు

కోవూరు, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): క్రిస్మస్‌ను మండల పరిధిలోని గ్రామాల్లో బుధవారం ఆనందోత్సాహాల నడుమ నిర్వహించారు. పట్టణంలో వందేళ్లు నిండిన శారాబిలాక్ చర్చిలో ఉదయం నుంచి ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించారు. పాటల పోటీల్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా చర్చిని విద్యుద్దీపాలతో అలంకరించారు. అలాగే స్థానిక తెలుగు బాప్టిస్టు చర్చిలో ప్రత్యేకప్రార్థనలు చేశారు. పడుగుపాడులోని పరిశిపోగు వందనం మెమోరియల్ చర్చిలో పెద్ద సంఖ్యలో మహిళలు ప్రార్థనలు చేశారు. పోతిరెడ్డిపాళెం, గంగవరం గ్రామాల్లోని చర్చిల్లో కూడా ప్రత్యేక ప్రార్థనలు చేశారు.



కోవూరు : విద్యుద్దీపాలంకరణలో శారాబిలాక్ చర్చి

● బుచ్చిరెడ్డిపాళెం, (ఆంధ్రజ్యోతి): నగర పంచాయతీతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో బుధవారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. మంగళవారం అర్ధరాత్రి నుంచే చర్చిల్లో క్రీస్తుజన్మదినాన్ని పురస్కరించుకుని కేక్‌లు కట్‌చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. పలుచోట్ల క్రైస్తవ పెద్దలు పేదలకు అన్నదానం నిర్వహించారు. ఆత్మీయులు, స్నేహితులు, బంధువులకు ప్రత్యేక విందు భోజనాలు ఏర్పాటు చేశారు.

● ముత్తుకూరు, (ఆంధ్రజ్యోతి): కృష్ణపట్నం పోర్టులోని అదానీ వరల్డ్ స్కూల్లో బుధవారం క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. హెచ్‌ఎం శోభామిత్రా పండుగ విశిష్టతను తెలియచేశారు. అదానీ సైనిక్ పాఠశాల విద్యార్థులు సేకరించిన



ముత్తుకూరు : క్రిస్మస్ వేడుకల్లో అదానీ పాఠశాల విద్యార్థులు

నిత్యావసరాలను జనహిత వాత్సల్య అనాథ శరణాలయానికి అందజేశారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ వరలక్ష్మి, కో-ఆర్డినేటర్ ఉషా, సమన్, దేవకి పాల్గొన్నారు. అలాగే ముత్తుకూరు గలీలియా ప్రార్థనమందిరంలో చిన్నారులతో కలిసి మండల టీడీపీ నాయకులు నీలం మల్లికార్జునయాదవ్, అక్కయ్య గారి ఏడుకొండలు వేడుకల్లో పాల్గొన్నారు. కేక్ కోసి పంచిపెట్టారు.

● మనుబోలు, డిసెంబరు 25(ఆంధ్రజ్యోతి): మండలంలోని ఆయా చర్చిల్లో పాస్టర్లు దేవుడి సందేశం చదివి వినిపించారు. కొమ్మలపూడిలో టీడీపీ నాయకులు మన్నెమాల భాస్కర్‌రెడ్డి చర్చికి వెళ్లి క్రైస్తవులకు శుభాకాంక్షలు తెలిపారు. 400మందికి అన్నదానం చేశారు.

● పొదలకూరు, (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని ప్రముఖ జాన్‌జాకబ్ లూథరన్ చర్చిలో పాస్టర్ రెవరెండ్ పాల్ మహేంద్రతో కలిసి టీడీపీ పట్టణ అధ్యక్షుడు బొద్దులూరు మల్లికార్జున్ నాయుడు, దార్ల ఆశీర్వాదం, స్టాన్లీ ప్రసాద్, బక్కయ్య నాయుడు, బోగోలు భాస్కర్‌రెడ్డి, తల్లిక ప్రసాద్,



వెంకటాచలం : చర్చిలో ప్రార్థనలు చేస్తున్న పాస్టర్ చేవూరు డేవిడ్‌రాజ్

ఐడీ.ప్రసాద్, కృష్ణ, ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. అనంతరం కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో స్థానికులు, క్రీస్తు భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

● వెంకటాచలం, (ఆంధ్రజ్యోతి) : మండలంలోని అన్ని చర్చిలను విద్యుద్దీపాలతో అలంకరించారు. మంగళవారం అర్ధరాత్రి నుంచే కేకులు కోసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మరికొన్ని చర్చిల్లో అన్నదానం నిర్వహించారు. బుధవారం ఉదయం నూతన వస్త్రాలను ధరించి మిఠాయిలను పంచుకున్నారు. మండలంలోని కనుపూరులో ఉన్న అన్ని చర్చిలకు కేక్‌లు, చాక్లెట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో టీడీపీ నేత ఆదురు అమర్నాథ్, సర్వేపల్లి జనసేన నేత కాకి శివకుమార్, నాయకులు చిరంజీవి, వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.



పొదలకూరు : కేక్ కట్ చేస్తున్న పాస్టర్ పాల్ మహేంద్ర

● సైదాపురం, (ఆంధ్రజ్యోతి): మండలంలో క్రైస్తవులు క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సైదాపురం, కలిచేడు, చాగణం, మర్లపూడి, తూర్పు పూండ్ల, తుమ్మలతలుపూరు పలు గ్రామాల్లోని చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు.

నేడు చిన్న ఆండవన్ స్వామి రాక

బుచ్చిరెడ్డిపాళెం,డిసెంబరు25(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని పెద్దూరులో ఉన్న కోదండరామాలయా నికి గురువారం శ్రీరంగంలోని అరవక్కోట్టై 11వ పీఠాధిపతి చిన్న ఆండవన్ స్వామి రానున్నారని ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త దొడ్ల మురళీకృష్ణారెడ్డి బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. పెద్ద సంఖ్యలో భక్తులు వచ్చి స్వామివారి ఆశీస్సులు పొందాలన్నారు.

కాకాణి సర్టిపై చేస్తే గొప్పోడవుతాడా... ?



మాట్లాడుతున్న రమేష్

వెంకటాచలం, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి) : మహిళను లైంగికంగా వేధించిన కేసులో అరెస్ట్ అయి, జైలుకు వెళ్లిన మందల వెంకట శేషయ్య వ్యక్తిత్వాన్ని మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి సర్టిపై చేస్తే అమోఘమైపోతుందా ?... అని టీడీపీ నేత సండి రమేష్ విమర్శించారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో బుధవారం టీడీపీ నేతలతో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడారు. మండలంలో ఎక్కడ ఆరా తీసినా శేషయ్య ఎన్నెన్ని పాపాలు చేశాడో తెలుస్తాయన్నారు. అన్యాయానికి గురైన మహిళకు అండగా నిలవాల్సిందిపోయి తన ముఠా సభ్యుడిని వెనకేసుకురావడం కాకాణి వ్యక్తిత్వానికి నిదర్శనమన్నారు. మండలంలో కాకాణి, ఆయన అనుచరులు చేసిన అవినీతి, అక్రమాలు, దందాలకు లెక్కేలేదన్నారు. కార్యక్రమంలో వల్లూరు రమేష్‌నాయుడు, చెంచురామయ్య,నాగరాజు, సుధాకర్, రామ్‌ప్రసాద్, సతీష్, వెంకటాద్రి పాల్గొన్నారు.

దేనికైనా సిద్ధం : కాకాణి

వెంకటాచలం, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): వైసీపీ నేతలు, కార్యకర్తల విషయంలో అన్యాయం జరిగితే, వారికి అండగా ఉండేందుకు తాను దేనికైనా సిద్ధమని వైసీపీ జిల్లా అధ్యక్షుడు కాకాణి గోవర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. వెంకటాచలంలోని మందల వెంకటశేషయ్య స్వగృహానికి బుధవారం ఆయన చేరుకొని శేషయ్య కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం మాట్లాడుతూ జిల్లాకు అసలు ఎస్పీ ఉన్నాడా.. లేడా ? అనిపిస్తుందని, ఏ స్టేషన్‌కు ఆ స్టేషన్ సీఐ, ఎస్‌ఐలే ఎస్పీలుగా మారి పోయారని విమర్శించారు. ఆయన వెంట నాయకులు కనుపూరు కోదండరామిరెడ్డి, పచ్చబట్ల మస్తానయ్య, మోహన్‌నాయుడు, ప్రభాకర్‌రెడ్డి, శివారెడ్డి, భాస్కర్‌నాయుడు, కిషోర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

ఘనంగా బౌద్ధ ధర్మ స్వీకారోత్సవం

నెల్లూరు (సాంస్కృతికం), డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి) : నగరంలోని అంబేడ్కర్ భవన్‌లో బుధవారం నవయాన బౌద్ధ ధర్మ స్వీకారోత్సవం ఘనంగా జరిగింది. అంబేడ్కర్ ధర్మపోరాట సమితి వ్యవస్థాపకుడు ఇంగిలాల రామచంద్రరావు మాట్లాడుతూ నవయాన బౌద్ధ ధర్మం ప్రపంచానికి అవసరమని ఆనాడే బాబా సాహెబ్ అంబేడ్కర్ తెలిపారన్నారు.



బౌద్ధ ధర్మాన్ని ప్రదానం చేస్తున్న భిక్షువు బంతేదార్మానంద, ఇంగిలాల రామచంద్రరావు తదితరులు

మానసిక బానిసత్వ విమోచన కోసం ప్రతి ఒక్కరూ బౌద్ధధర్మాన్ని స్వీకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్ర మంలో నాగపూర్‌కు చెందిన బౌద్ధ భిక్షువు బంతేదార్మానంద పాల్గొని గౌతమ బుద్ధునికి బౌద్ధధర్మానుసారం పూజలు నిర్వహించారు. అనంతరం వెంకటగిరి, చెన్నై తదితర ప్రాంతాల నుంచి వచ్చిన కుటుంబాలు ఆయన సమక్షంలో బౌద్ధ ధర్మాన్ని స్వీకరిం చాయి. ధర్మ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు ఏరబోతు సుబ్రహ్మణ్యం, సభ్యులు జమాల ప్రసాద్, చదలవాడ బాలగురవయ్య, చిట్టి రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

వాజ్‌పేయి ఆశయాలను కొనసాగించాలి

నెల్లూరు (వైద్యం), (ఆంధ్రజ్యోతి) : దేశాభివృద్ధికి, సనాతన ధర్మ పరిరక్షణకు మాజీ ప్రధాని దివంగత వాజ్‌పేయి ఆశయాలను బీజేపీ కార్యకర్తలు కొనసాగించాలని ఆ పార్టీ నాయకుడు మిడతల రమేష్ పిలుపునిచ్చారు. బుధవారం నగరంలో బీజేపీ నేత అల్లూరు నాగేంద్రసింగ్ ఆధ్వర్యంలో వాజ్‌పేయి శతజయంత్యుత్సవం నిర్వహించారు. రమేష్ మా ట్లాడుతూ 1996లో లోక్‌సభలో ఒక్కసీటు తక్కువైనప్పుడు పదవిని కాపాడు కోవాలని చూడకుండా ప్రజాభిప్రాయాన్ని గౌరవించి తృణప్రాయంగా ప్రధాని పదవిని త్యాగం చేసిన నేత వాజ్‌పేయి అని కొనియాడారు. ఆయన హయాంలోనే జాతీయ రహదారుల విస్తరణ,



వాజ్‌పేయి జయంతి వేడుకలో మాట్లాడుతున్న రమేష్

సెల్‌ఫోన్ రంగం అభివృద్ధి జరిగాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ముగరా నరేష్, నాగల క్ష్మి, విజయలక్ష్మి, పద్మావతి, మనో శ్రావ్య నీలం పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

జనసేన కార్యాలయంలో 'జనవాణి'

నెల్లూరు (వైద్యం), డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి) : నగరంలోని జనసేన పార్టీ జిల్లా కార్యాలయంలో బుధవారం జనవాణి కార్యక్రమం జరిగింది. రాష్ట్ర టిడ్కో చైర్మన్ వేములపాటి అజయ్‌కుమార్ పాల్గొని ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. వాటిని పరిశీలించి ప్రభుత్వ అధికారులతో మాట్లాడి పరిష్కరి స్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అందుబాటులో అత్యవసర సేవలు

ముత్తుకూరు, డిసెంబరు 25(ఆంధ్రజ్యోతి): ప్రజలకు అందుబాటులో అత్యవసర వైద్య సేవలను తీసుకువస్తు న్నామని అపోలో వైద్య నిపుణులు రమణమూర్తి తెలిపారు. బుధవారం ముత్తుకూరులో తత్వజ్ఞ హాస్పిటల్‌ను గొలగమూడి ఆశ్రమ కమిటీ సభ్యుడు ఈదూరు రామ్మోహన్‌రెడ్డి, మండల టీడీపీ అధ్యక్షుడు పల్లంరెడ్డి రామ్మోహన్‌రెడ్డిలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు డాక్టర్ తిరుమల మాట్లాడారు. కార్యక్రమంలో పెథాలజిస్టు వైదేహి, తదితరులు పాల్గొన్నారు.



వైద్యశాలను ప్రారంభిస్తున్న టీడీపీ నాయకులు రామ్మోహన్‌రెడ్డి

మధ్యంతర భృతిని ప్రకటించాలి : అపస్

నెల్లూరు(విద్య), డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వం వెంటనే మధ్యంతర భృతి(ఐఆర్)ని ప్రకటించాలని ఆపస్ రాష్ట్ర సంఘటన కార్యదర్శి సీహెచ్ శ్రావణ్‌కుమార్ కోరారు. నగరంలోని ఆపస్ కార్యాలయంలో బుధవా రం జరిగిన కోర్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో పీఆర్సీ ఇస్తామని హామీ ఇచ్చిందని, ఈ నేపథ్యంలో సంక్రాంతి కానుకగా 30శాతం ఐఆర్‌ను మంజూరు చేయాల న్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు రావాల్సిన రూ.2500కోట్ల బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. జూనియర్ కళాశాలల్లో



సమావేశంలో మాట్లాడుతున్న అపస్ నాయకులు

40శాతం ప్రమోషన్లను టీచర్లకు ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం చక్రపాణి, గౌరవ సలహాదారు టీ రమేష్, కార్యదర్శులు ఎం రాము, ఎస్ చంద్రమౌళి, జిల్లా అధ్యక్షుడు కేకే రాజగోపాలాచార్యులు, ప్రధాన కార్యదర్శి పట్నం అనిల్‌కుమార్ పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY

5

తిరుపతి

జిల్లా వార్తలు

గురువారం 26 డిసెంబరు 2024



ఘనంగా క్రిస్మస్

జిల్లాలో బుధవారం క్రిస్మస్ వేడుకలను క్రైస్తవులు భక్తిప్రపత్తులతో జరుపుకొన్నారు. చర్చిలన్నీ క్రైస్తవులతో కిక్కిరిశాయి. ఏసును స్తుతిస్తూ ప్రార్థనా గీతాలు ఆలపించారు. అందరూ ప్రేమ, త్యాగగుణాలతో శాంతిమార్గంలో నడవాలని పాస్టర్లు సూచించారు.

- తిరుపతి, ఆంధ్రజ్యోతి

తిరుపతి వెస్ట్ చర్చిలో..



జగన్మాత చర్చిలో..



జిల్లా పారిశ్రామిక రంగంలో మరకలు, మెరుపులు

సార్వత్రిక ఎన్నికలతో జిల్లా ప్రస్థానాన్ని తీవ్రంగా ప్రభావితం చేసిన ఈ ఏడాది.. పారిశ్రామిక రంగానికి మరకలతో పాటు మెరుపులనూ అందించింది. గత ప్రభుత్వపు కక్షసాధింపు చర్యలతో ప్రతిష్ఠాత్మక పారిశ్రామిక సంస్థలు తమ విస్తరణకు ఇరుగుపొరుగు రాష్ట్రాలను ఎంచుకునే దుస్థితి కల్పించింది. సహచర సంస్థలు ఎదుర్కొన్న చేదు అనుభవాలతో అప్రమత్తమైన ఇతర సంస్థలు కొత్త ప్లాంట్ల ఏర్పాటుకు జిల్లా దరిదాపులకు కూడా రాలేదు. ఇలా ఏడాదిలో మొదటి సగం.. పారిశ్రామిక రంగం అథోగతిని చవిచూసిన జిల్లా.. తదుపరి ఆరునెలలు మాత్రం సీఎం చంద్రబాబు సొంత జిల్లాపై శ్రద్ధ చూపడంతో గణనీయమైన పురోగతి వైపు పరుగులు పెడుతోంది.

- తిరుపతి, ఆంధ్రజ్యోతి

తొలిసగం :

పరిశ్రమల ఏర్పాటుకు అత్యంత అనుకూలత కలిగిన జిల్లా.. కానీ గత ప్రభుత్వ తీరుతో ఈ ఏడాది తొలి ఆరు నెలల్లో తీవ్ర ప్రతికూల పరిస్థితులను అనుభవించింది. పరిశ్రమల ఏర్పాటుకు ప్రభుత్వం చొరవ చూపలేదు. దీంతో ప్లాంట్లు నెలకొల్పేందుకు ఎవరూ ఆసక్తి కనబరచలేదు. కేవలం శ్రీసిటీ యాజమాన్యం చొరవతో అక్కడ మాత్రమే చెప్పుకోదగిన సంఖ్యలో కొత్త పరిశ్రమలు వచ్చాయి. అమరరాజా వంటి ప్రతిష్ఠాత్మక సంస్థను గత ప్రభుత్వం వేధింపులకు గురి చేయడం మిగిలిన పరిశ్రమలనూ భయపెట్టింది. అమరరాజా విస్తరణలో భాగంగా నూతన ప్లాంట్ల ఏర్పాటుకు తమిళనాడు, తెలంగాణను ఎంచుకోవాల్సి వచ్చింది. ఇతర పరిశ్రమలదీ అదే దారి అయింది. దీంతో తొలి ఆరు నెలల పాటు జిల్లాలో పారిశ్రామిక ప్రగతి స్తంభించింది.

కామన్ ఫెసిలిటీ సెంటర్ ఏర్పాటుపై శ్రద్ధ

శ్రీకాళహస్తిలో ప్రింటింగ్ క్లస్టర్ నెలకొల్పడంలో భాగంగా రూ.25.19 కోట్లతో కామన్ ఫెసిలిటీ సెంటర్ ఏర్పాటు కోసం కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించి రెండేళ్లు దాటుతున్నా గత వైసీపీ ప్రభుత్వం పట్టించుకోలేదు. కూటమి ప్రభుత్వం రాగానే దీనిపై దృష్టి పెట్టింది. కామన్ ఫెసిలిటీ సెంటర్ ఏర్పాటుకు భూములు కేటాయించి.. పూర్తయ్యే వరకు నిరంతరం పర్యవేక్షించాలని కలెక్టర్‌ను సీఎం చంద్రబాబు ఆదేశించారు.

ఐటీ సంస్థల కోసం 565 ఎకరాలు

జిల్లాలో ఇప్పటికే వున్న ఈఎంసీల విస్తరణలో భాగంగా మరిన్ని ఐటీ ఎలక్ట్రానిక్ మానుఫ్యాక్చరింగ్ క్లస్టర్లను ఏర్పాటు చేయాలని సీఎం చంద్రబాబు నిర్ణయించారు. తిరుపతి అర్బన్, తిరుపతి రూరల్, రేణిగుంట, ఏర్పేడు మండలాల పరిధిలో తొలి దశలో కనీసం 500 ఎకరాలు కేటాయించాలని కలెక్టర్‌ను ఆదేశించారు. తిరుపతి నగర పరిధిలో ఐటీ పార్కు కోసం 50 ఎకరాలను కేటాయించాలని ఉత్తర్వులు ఇచ్చారు. తిరుపతిలో నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ శాశ్వత క్యాంపస్ ఏర్పాటుకు 15 ఎకరాలు కేటాయించడంతో పాటు ఇప్పటికే రేణిగుంట, ఏర్పేడు మండలాల పరిధిలోని రెండు ఈఎంసీలలో ప్రజా రవాణా, నాణ్యమైన విద్యుత్, వైద్య సదుపాయం, పోలీస్ అవుట్ పోస్టు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

శ్రీసిటీలో మరో 2400 ఎకరాల భూసేకరణ

శ్రీసిటీలో మరిన్ని పరిశ్రమల ఏర్పాటుకు అదనంగా 2400 ఎకరాల భూములు సేకరించాలని జిల్లా యంత్రాంగాన్ని సీఎం చంద్రబాబు ఆదేశించారు. జిల్లాలో రూ. 5 వేల కోట్లతో ప్లాంట్ ఏర్పాటు చేయడానికి ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ముందుకొచ్చింది. ఫిలిప్స్ కార్బన్ బ్లాక్ లిమిటెడ్ సంస్థ కూడా రూ.3798 కోట్ల పెట్టుబడితో ప్లాంట్ నెలకొల్పేందుకు ఆసక్తి చూపుతోంది. డైకిన్ సంస్థ కూడా ప్లాంటు ఏర్పాటుకు ప్రతిపాదించింది. తొలి రెండు సంస్థలకు భూముల కేటాయింపు ప్రతిపాదనను గత నెల 20న క్యాబినెట్ ఆమోదించింది. డైకిన్ సహా పలు సంస్థలు ప్లాంట్లు పెట్టేందుకు ముందుకు వస్తుండడంతో శ్రీసిటీలో అవసరమైన భూములు సేకరించి ఏపీఐఐసీకి అప్పగించాలని సీఎం చంద్రబాబు కలెక్టర్‌ను ఆదేశించారు. అందులో భాగంగా ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ సంస్థకు సత్యవేడు మండలంలో 400 ఎకరాలు కేటాయించనున్నారు. ఇతర పరిశ్రమల కోసం సత్యవేడు, వరదయ్యపాలెం మండలాల్లో 2 వేల ఎకరాలు సేకరిస్తున్నారు.

మలి సగం :

70 రోజుల్లోనే తన మార్క్ చూపిన చంద్రబాబు

సీఎంగా బాధ్యతలు తీసుకున్న 70 రోజుల్లోనే చంద్రబాబు జిల్లాపై తన మార్క్ చూపించారు. ఆగస్టు 19వ తేదీన శ్రీసిటీలో పర్యటించిన ఆయన రూ.900 కోట్ల పెట్టుబడులతో 2740 మందికి ఉపాధి కల్పించేలా ఏడు పరిశ్రమలకు శంకుస్థాపన చేశారు. రూ.1213 కోట్ల పెట్టుబడులతో 4060 మందికి ఉద్యోగాలు అందించేలా ఐదు పరిశ్రమలతో ఒప్పందాలు కుదుర్చుకున్నారు.



ఆగస్టు 19న శ్రీసిటీలో భూమిపూజ చేస్తున్న సీఎం చంద్రబాబు

శ్రీసిటీలో చంద్రబాబు భూమిపూజ చేసిన పరిశ్రమలు

పరిశ్రమ	దేశం	పెట్టుబడి	ఉద్యోగాల సంఖ్య
ఏజీపీ సిటీ గ్యాస్	జపాన్	100 కోట్లు	450
బ్లూస్టార్	ఇండియా	500 కోట్లు	1500
ఎన్‌జీసీ	చైనా	100 కోట్లు	200
ఆర్ఎస్‌బీ	ఇండియా	100 కోట్లు	450
సిద్ధార్థ లాజిస్టిక్స్	ఇండియా	40 కోట్లు	50
టీఐఎల్ హెల్త్‌కేర్	ఇండియా	10 కోట్లు	40
వెర్మైరెన్ ఇండియా	బెల్జియం	150 కోట్లు	500
మొత్తం		900 కోట్లు	2740

వెంకటగిరి చేనేతపై లోకేశ్ ప్రత్యేక దృష్టి

యువగళం పాదయాత్ర సందర్భంగా వెంకటగిరి ప్రాంత చేనేత వర్గాలకు ఇచ్చిన హామీని నెరవేర్చుకునే దిశగా మంత్రి నారా లోకేశ్ చొరవ చూపిస్తున్నారు. టెక్స్‌టైల్ రంగంలో తన నియోజకవర్గమైన మంగళగిరితో పాటు వెంకటగిరిలోనూ కామన్ డైయింగ్ అండ్ ఈటీపీ ప్లాంట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నారు. దీనికోసం రూ.16 కోట్లు కేటాయించనున్నారు. వెంకటగిరి చేనేత కార్మికులతో న్యూ ప్రైమరీ హ్యాండ్ లూమ్ వీవర్స్ కోఆపరేటివ్ సొసైటీలు ఏడింటిని ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నారు.



శ్రీసిటీలో ఎంవోయులు కుదుర్చుకున్న పరిశ్రమలు

పరిశ్రమ	దేశం	పెట్టుబడి	ఉద్యోగాల సంఖ్య
ఆర్మ్‌వెస్ట్ మిరైటెక్ ఇండియా	సింగపూర్	40 కోట్లు	500
ఎక్సెలెంట్ ఫార్మా	ఇండియా	150 కోట్లు	500
క్యాప్‌మ్యాన్ ఇండియా	యూఏఈ	20 కోట్లు	50
డైకిన్	జపాన్	1000 కోట్లు	3000
ప్రెస్టైజ్ ఇంటర్నేషనల్	జపాన్	3 కోట్లు	10
మొత్తం		1213 కోట్లు	4060

మన్నవరం ప్లాంట్ భూములు వెనక్కి

శ్రీకాళహస్తి మండలం మన్నవరం వద్ద కేంద్ర ప్రభుత్వ రంగసంస్థలైన ఎన్‌టీపీసీ-భెల్ సంయుక్తంగా తలపెట్టిన విద్యుత్ ఉపకరణాల తయారీ ప్రాజెక్టు ఆగిపోయిన క్రమంలో ఆ భూములను పారిశ్రామిక అవసరాల కోసం వెనక్కు తీసేసుకోవాలని సీఎం చంద్రబాబు నిర్ణయించారు. ప్రాజెక్టుకు కేటాయించిన 620 ఎకరాలలో కేవలం 30 ఎకరాలు మాత్రమే ఎన్టీపీసీ-భెల్ సంస్థలు వినియోగించాయి. మిగిలిన 590 ఎకరాలను వెనక్కి తీసుకుని కొత్త పరిశ్రమలకు కేటాయించనున్నారు.



తిరుపతికి రహేజా, లులూ మాల్స్.. తాజ్ హోటల్

సీఎం చంద్రబాబు చొరవతో తిరుపతికి రహేజా, లులూ, తాజ్ హోటల్ రానున్నాయి. రహేజా మినీ మాల్ కోసం 10 ఎకరాలను, లులూ సంస్థ కూడా మినీ మాల్‌కు 15 ఎకరాలు అడిగాయి. ఇక తాజ్ గ్రూప్ హోటల్స్ యాజమాన్యం కూడా 15 ఎకరాలు ఇవ్వాలని కోరుతోంది.

ఏర్పేడులో డీఆర్‌డీవో ఫెసిలిటీ సెంటర్

ఏర్పేడు మండలంలో భారత రక్షణ పరిశోధన, అభివృద్ధి సంస్థ అయిన డీఆర్‌డీవో ఫెసిలిటీ సెంటర్ ఏర్పాటు కానుంది. చిత్తూరు జిల్లా శ్రీరంగరాజపురం మండలంలో డీఆర్‌డీవో రక్షణ పరికరాల తయారీ ప్లాంట్ నెలకొల్పుతున్న నేపథ్యంలో ఫెసిలిటీ సెంటర్‌ను ఏర్పేడులో ఏర్పాటు చేయనున్నారు. దీనికి 46 ఎకరాలు కేటాయించాలని సీఎం చంద్రబాబు జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించారు.

రాయలచెరువులో నేటి నుంచి పడవ పోటీలు

రామచంద్రాపురం మండలంలోని రాయలచెరువులో గురువారం నుంచి డ్రాగన్ బోట్ (పడవ) పోటీలు ప్రారంభంకానున్నాయి. శాప్, ఏపీ కెనాయింగ్, కయాకింగ్ అసోసియేషన్ ఆధ్వర్యాన సీనియర్, జూనియర్ విభాగాల్లో నిర్వహిస్తున్న ఈ పోటీలు జనవరి 9వ తేదీ వరకు కొనసాగనున్నాయి. ఇందులో ప్రతిభ చూపిన వారిని వచ్చేనెల 3నుంచి 6వరకు ఢిల్లీలో సీనియర్.. 11నుంచి 16వరకు కేరళలో జరిగే జూనియర్ 13వ నేషనల్ డ్రాగన్ చాంపియన్‌షిప్ పోటీలకు ఎంపిక చేయనున్నారు. తొలిసారిగా ఇక్కడ జరిగే ఈ పోటీలకు విజయవాడ, వైజాగ్, చిత్తూరు, కర్నూల్, నెల్లూరు జిల్లాల నుంచి ఇప్పటికే దాదాపు 50మంది పేర్లు నమోదు చేసుకున్నారు. రెండు బోట్లలో 12మంది చొప్పున ఉంటారు. వెయ్యి మీటర్ల పొడవును వేగంగా ఛేదించిన వారిని గుర్తిస్తారు. ఇలా పలుమార్లు పోటీలు ఏర్పాటుచేసి చివరగా ప్రతిభావంతంగా రాణించిన క్రీడాకారులను ఎంపిక చేసి జాతీయ స్థాయి పోటీలకు నేషనల్స్ పంపుతారు. ఈ పోటీలను గురువారం ఉదయం చంద్రగిరి ఎమ్మెల్యే నాని, శాప్ చైర్మన్ రవినాయుడు, జిల్లా క్రీడాధికారి సయ్యద్‌సాహెబ్ ప్రారంభించనున్నారు. పడవ పోటీలకుగాను బుధవారం ఏర్పాట్లు చేశారు.

- తిరుపతి(క్రీడలు), ఆంధ్రజ్యోతి



పొలంలో దంపతుల ఆత్మహత్య

● కుటుంబ కలహాలే కారణం

చంద్రగిరి, డిసెంబరు 25(ఆంధ్రజ్యోతి): తిరుపతి జిల్లా చంద్రగిరి మండలం రామిరెడ్డిపల్లె పంచాయతీ కూచువారిపల్లెలోని పొలంలో బుధవారం దంపతులు ఆత్మహత్యకు పాల్పడ్డారు. పోలీసుల కథనం మేరకు.. కూచువారిపల్లెకు చెందిన సురేంద్రనాయుడు, లత దంపతులు తిరుపతిలో నివాసం ఉంటున్నారు. సురేంద్రనాయుడు ఎస్పీడీసీఎల్‌లో సీనియర్ లైన్‌మన్‌గా పనిచేస్తున్నారు. ఇద్దరు కుమార్తెలకూ వివాహమైంది. పెద్ద కుమార్తె నైనా మలేషియాలో, చిన్న కుమార్తె లిఖిత అమెరికాలో స్థిరపడ్డారు. నాలుగు రోజుల క్రితం నైనా పుట్టింటికి వచ్చారు. బుధవారం ఉదయం ఇంట్లో చిన్నపాటి గొడవ జరిగింది. అనంతరం సురేంద్రనాయుడు, లత దంపతులు ద్విచక్ర వాహనంలో తిరుపతి నుంచి కూచువారిపల్లె వద్ద పొలానికి వచ్చారు. అక్కడి వేప చెట్టుకు ఉరేసుకున్నారు. సమీపాన ఇటుక బట్టీ కార్మికులు చూసి, స్థానికులకు, పోలీసులకు సమాచారం ఇచ్చారు. బంధువులు, స్థానికులు వీరి మృతదేహాలను చూసి బోరున విలపించారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. డాగ్ స్క్వాడ్‌ను రప్పించి తనిఖీలు నిర్వహించారు. చంద్రగిరి డీఎస్పీ ప్రసాద్ సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. కుటుంబ కలహాల వల్ల ఆత్మహత్య చేసుకొన్నట్లుగా పోలీసులు అనుమానిస్తున్నారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఎస్వీ మెడికల్ కళాశాలకు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



సురేంద్రనాయుడు, లత దంపతులు (ఫైల్ ఫొటో)

పరకామణిలో చోరీపై విచారణ కమిషన్ వేయాలి

● రవికుమార్ నుంచి రూ.కోట్లు చేతులు మారాయి

● ఒకే అపార్టుమెంటులో కొన్న 14 ఫ్లాట్లను టీటీడీకి రాయించుకుని రాజీ చేశారు

● సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపిస్తే అందరి జాతకాలు బయటకొస్తాయి ● టీటీడీ సభ్యుడు భానుప్రకాష్‌రెడ్డి

తిరుపతి, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): శ్రీవారి పరకామణి దొంగతనంపై విచారణ కమిషన్ వేయాలని టీటీడీ ధర్మకర్తల మండలి సభ్యుడు, బీజేపీ నేత భానుప్రకాష్‌రెడ్డి డిమాండు చేశారు. పరకామణిలో జీయర్ మఠం ఉద్యోగి రవికుమార్ శ్రీవారి సొమ్మును చోరీ చేసి.. లోక్ అదాలత్‌లో రాజీ పడి టీటీడీకి స్వాధీనం చేసిన ఫ్లాట్లను బుధవారం ఆయన పరిశీలించారు. తిరుపతిలోని మంగళం పోలీస్ స్టేషన్ ఎదురుగాగల పసుపర్తి అపార్ట్‌మెంట్‌లో రవికుమార్ 14 ఫ్లాట్లను కొన్నారని మీడియాకు చూపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 2023లో పరకామణిలో చోరీపై జీయర్ మఠం ఉద్యోగి రవికుమార్‌పై నమోదైన కేసును పునర్విచారణ చేయాలని ఇప్పటికే తాను టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో శ్యామలరావుకు విజ్ఞప్తి చేశానన్నారు. పోలీసుల ఒత్తిడితో లోక్ అదాలత్‌లో రాజీ పడ్డామని విజిలెన్స్ అధికారులు ఇచ్చిన నివేదికను ఆయన ప్రస్తావించారు. శ్రీవారి హుండీ చోరీకి సంబంధించి రవికుమార్‌ను అప్పటి విజిలెన్సు అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారన్నారు. ఆ తర్వాత రూ.40 కోట్ల విలువైన ఆస్తులను రవికుమార్ టీటీడీకి బదిలీ చేశారన్నారు. అయితే కేసు రాజీపై పలు అనుమానాలు ఉన్నాయన్నారు. రాజీ కోసం విజిలెన్సు అధికారులపై ఒత్తిడి తెచ్చిన పోలీసులు, టీటీడీ అధికారులు ఎవరో తేల్చాలన్నారు. దీనిపై సిట్టింగ్ జడ్జితో విచారణ కమిషన్ ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్నీ కోరతామన్నారు. హుండీలో రవికుమార్ దోచేసిన మొత్తాన్ని కక్కిస్తామన్నారు. గత వైసీపీ ప్రభుత్వం శ్రీవారి ఖజానాను దోచుకుందని ఆయన మండిపడ్డారు. టీటీడీ విజిలెన్స్ రిపోర్టులో రూ.72వేల విదేశీ కరెన్సీ పట్టుకున్నట్టు ఉందన్నారు. ఇక, ఇండియన్ పోలీస్ సర్వీస్‌ను జగన్మోహన్ రెడ్డి పొలిటికల్ సర్వీసుగా మార్చాడని ఆరోపించారు. రవికుమార్ నుంచి పసుపర్తి అపార్ట్‌మెంట్‌లో 14 ఫ్లాట్‌లను టీటీడీ రాయించుకుందన్నారు. ఇవన్నీ దాదాపు రూ10కోట్ల విలువ చేస్తాయన్నారు. పూర్తిస్థాయిలో హైకోర్టు జడ్జితో విచారణ చేయించాలని, దోషులను భక్తుల ముందు నిలబెడతామని హెచ్చరించారు. దాదాపు రూ.500కోట్ల కుంభకోణం నడిచిందని, రవికుమార్ నుంచి కోట్లాది రూపాయలు చేతులు మారాయని ఆరోపించారు. అందుకే ఈకేసును నీరుగార్చారన్నారు. దీనికి సంబంధించి సాక్ష్యాధారాలు లేకుండా సీసీ ఫుటేజీని కూడా తొలగించారని ఆరోపించారు. ఈ కుంభకోణంలో పెద్ద తలల బాగోతం బయటపడుతుండడంతో రవికుమార్ ప్రాణాలకు ముప్పు ఉందని ఆందోళన వ్యక్తంచేశారు. ఆయనకు రక్షణ కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. విజిలెన్స్ నివేదిక చదివిన తర్వాత టీటీడీలో ఇంత దారుణాలు జరిగాయా? అని కంట్లో నీళ్లు వచ్చాయన్నారు. దీనిపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరిని కలిసి వివరించానని చెప్పారు. బీజేపీ నేత, అడ్వకేట్ అజయకుమార్ మాట్లాడుతూ.. భక్తులు సమర్పించిన కానుకలను దొంగలించిన రవికుమార్ కేసులో బలమైన 409 సెక్షన్ నమోదు చేయకుండా నామమాత్రపు సెక్షన్లు పెట్టారన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు వరప్రసాద్, పొనగంటి భాస్కర్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.



అపార్టుమెంట్‌లో ఫ్లాట్లను పరిశీలిస్తున్న భానుప్రకాష్‌రెడ్డి

20 కిలోల గంజాయి స్వాధీనం

● ముగ్గురు నిందితుల అరెస్టు

తిరుపతి(నేరవిభాగం), డిసెంబరు 25(ఆంధ్రజ్యోతి): తిరుపతి రూరల్ పరిధిలో గంజాయి విక్రయిస్తున్న ముగ్గురు నిందితులను పోలీసులు బుధవారం అరెస్టు చేశారు. వారి నుంచి 20.154 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. రూరల్ సీఐ చిన్నగోవిందు తెలిపిన ప్రకారం.. గాంధీపురం పంచాయతీ ధనలక్ష్మినగర్‌కు చెందిన పి.చాంద్‌బీబీ, మదనపల్లె మండలం బురకాయలకోటకు చెందిన రసూల్‌బీ, మల్లంగుంట పంచాయతీ వినాయకనగర్‌కు చెందిన పి.సాయి, కొన్నేళ్ళుగా కింగ్‌పిన్‌ల నుంచి గంజాయి కొని అమ్ముతున్నారు. దీనిపై సమాచారం రావడంతో డీఎస్పీ ప్రసాద్ పర్యవేక్షణలో రూరల్ సీఐ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేశారు. అవిలాల చెరువు సమీపంలో కొందరు గుంపులుగా గంజాయి విక్రయిస్తున్నారని సీఐకు సమాచారం వచ్చింది. దీంతో అక్కడకు మఫ్టీలో వెళ్లిన పోలీసులు.. గంజాయి కావాలంటూ అక్కడ అడిగారు. దీంతో తమ వద్ద ఉందంటూ ముగ్గురు ముందుకురాగా.. అదుపులోకి తీసుకుని అరెస్టు చేశారు. వారి వద్ద విక్రయాలకు సిద్ధంగా ఉన్న 20.154 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. నిందితులు బురకాయల కోట నుంచి తీసుకొచ్చి ఇక్కడ విక్రయిస్తున్నట్లు చెప్పారు. ఈ తనిఖీల్లో సీఐతో పాటు ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.



గంజాయితో పాటు నిందితులను అరెస్టు చేసిన పోలీసులు

పడవల బకాయిలు ఇవ్వండి సారూ..!

2019లో నిలిపేసిన వైసీపీ ప్రభుత్వం

తడ, డిసెంబరు 25(ఆంధ్రజ్యోతి): వైసీపీ ప్రభుత్వంలో బిల్లులు రాక కాంట్రాక్టర్లే కాదు... అన్నివర్గాల ప్రజలు ఇబ్బందులు పడ్డారు. ఇందులో మత్స్యకారులూ ఉన్నారు. ఏటా పక్షుల పండుగ జరిగే రోజుల్లో భీములవారిపాళెంలో పర్యాటకశాఖ ఆధ్వర్యంలో పడవ షికారు ఏర్పాటు చేస్తారు. 2019 జనవరిలో పక్షుల పండుగను టీడీపీ ప్రభుత్వం నిర్వహించింది. అప్పట్లో ఇరకం, భీములవారిపాళెం గ్రామాలకు చెందిన మత్స్యకారులు పడవ షికారుకు 26 బోట్లను ఏర్పాటు చేశారు. ఇందుకు ఒక్కొక్క పడవకు రోజుకు రూ.4వేలు అద్దె చెల్లించేలా అధికారులు నిర్ణయించారు. అడ్వాన్స్‌గా కొంత నగదు ఇచ్చారు. ఇంకా రూ.3 లక్షల వరకు బకాయిలు మత్స్యకారులకు చెల్లించాల్సి ఉంది. అనంతరం ఎన్నికలు జరిగి వైసీపీ అధికారంలోకి వచ్చింది. అయితే మత్స్యకారులకు అందించాల్సిన బకాయిలు చెల్లించలేదు. 2020 జనవరిలోనూ వైసీపీ ప్రభుత్వం అట్టహాసంగా పక్షుల పండుగ నిర్వహించింది. అంతకుముందే కృష్ణానదిలో బోట్ ప్రమాదం జరిగి సుమారు 50మంది వరకు మృతి చెందడంతో దాని పర్యావస్థానంగా పక్షుల పండుగలో పడవ షికారును రద్దు చేశారు. 2019లో పడవ షికారుకు ఏర్పాటు చేసిన 26 బోట్లకు ఇవ్వాల్సిన బకాయిలు ఇప్పించాలని మత్స్యకార నాయకులు పలుమార్లు అధికారులను వేడుకున్నారు. ఎవరూ పట్టించుకోకపోవడంతో పక్షుల పండుగ జరిగే రోజుల్లో భీములవారిపాళెం వద్ద ధర్నా సైతం నిర్వహించారు. అయినా వైసీపీ ప్రభుత్వం కనికరించలేదు. ఏ రోజుకారోజు వేటకు వెళ్లేనే పూట గడవని తాము పక్షుల పండుగ సమయంలో వేట మానేసి పడవలను ఏర్పాటు చేస్తే ప్రభుత్వం ముంచేసిందని మత్స్యకారులు వాపోతున్నారు. పడవల బకాయిల కోసం 2020 పక్షుల పండుగ సమయంలో అధికారులను గట్టిగా నిలదీసినందుకు వైసీపీ ప్రభుత్వం తనపై కేసు నమోదు చేయించిందని ఇరకం గ్రామానికి చెందిన మత్స్యకార నాయకుడు జయపాల్ ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వమైనా స్పందించి తమకు రావాల్సిన బకాయిలు ఇప్పించాలని మత్స్యకారులు అధికారులను వేడుకుంటున్నారు.

భూ సేకరణకు సహకరించండి



రైతులతో మాట్లాడుతున్న ఆర్డీవో కిరణ్మయి, పక్కన ఏవో రవికుమార్, సత్యవేడు తహసీల్దార్ సుబ్రహ్మణ్యం

సూళ్లూరుపేట, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): శ్రీసిటీ పారిశ్రామిక వాడలో పరిశ్రమల కోసం భూ సేకరణకు రైతులందరూ సహకరించాలని ఆర్డీవో కిరణ్మయి కోరారు. బుధవారం ఆమె తన ఆర్డీవో కార్యాలయంలో సత్యవేడు మండలం ఇరుగుళం, కొల్లాడం, పెద్దేటిపాకం గ్రామాలకు చెందిన రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ గ్రామాల్లో వ్యవసాయ భూములను శ్రీసిటీ పారిశ్రామిక వాడలో నూతనంగా నిర్మించనున్న పరిశ్రమలకు కేటాయించారని, భూసేకరణ కసరత్తు చేస్తున్నామని, సంబంధిత రైతులు సహకరించాలన్నారు. భూములు కోల్పోయిన రైతులకు ప్రభుత్వం నుంచి పూర్తిస్థాయిలో నష్టపరిహారంతో పాటు పరిశ్రమల్లో కుటుంబ సభ్యులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో ఏవో రవికుమార్, సత్యవేడు తహశీల్దార్ టీవీ సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

మాజీ ప్రధాని వాజ్‌పేయి సేవలు ఆదర్శనీయం



వాజ్‌పేయి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు బాలకృష్ణమ నాయుడు దయాకర్ తదితరులు

గూడూరు, కోట, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి దేశానికి చేసిన సేవలు ఆదర్శనీయమైనవని బీజేపీ గూడూరు పట్టణాధ్యక్షుడు అరికట్ల బాలకృష్ణమనాయుడు అన్నారు. బుధవారం స్థానిక బాలసదనంలో వాజ్‌పేయి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో దయాకర్, గాలి ప్రకాష్‌నాయుడు, శ్రీనివాసులు, బాలకృష్ణ, సురేష్, నిరంజన్, శివ తదితరులు పాల్గొన్నారు. కోటలోని బీజేపీ కార్యాలయంలో వాజ్‌పేయి చిత్రపటానికి ఆ పార్టీ మండల అధ్యక్షుడు సారంగం రమేష్‌బాబు ఆధ్వర్యంలో నాయకులు నివాళులర్పించారు. ప్రభుత్వాస్పత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలు పంచిపెట్టారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు విశ్వనాథం వాసు, వెంకయ్యగౌడ్, వెంకటేశ్వర్లు, కిషోర్, సురేష్, దీదీయా పాల్గొన్నారు.

ఖోఖో మహిళా జట్టు ఎంపిక



ఖోఖో క్రీడాకారులతో కళాశాల డైరెక్టర్ విజయకుమార్‌రెడ్డి, ఫిజికల్ డైరెక్టర్ మల్లికార్జున్‌రెడ్డి

కోట, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని విద్యానగర్ ఎన్‌బీకేఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో రెండవ రోజు బుధవారం దక్షిణ భారత అంతర్ విశ్వవిద్యాలయాల ఖోఖో మహిళా జట్టు ఎంపిక జరిగింది. వీరు ఈనెల 28న కేరళలోని సెంట్రల్ యూనివర్శిటీ ఆఫ్ కానికట్‌లో జరిగే అంతర్ విశ్వవిద్యాలయాల ఖోఖో పోటీల్లో పాల్గొంటారు. ఎన్‌బీకేఆర్ ఇంజనీరింగ్ కళాశాల నుంచి గాయత్రి, చందన, నాగేశ్వరి ఈ జట్టుకు ఎంపిక అయ్యారు. వీరికి కోచ్‌గా శోభారాణి వ్యవహరిస్తున్నారు. క్రీడాకారులను కళాశాల డైరెక్టర్ డాక్టర్ విజయకుమార్‌రెడ్డి, ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ మల్లికార్జున్‌రెడ్డి షీల్డ్‌లు, మెమోంటోలతో అభినందించారు.

కోర్టులో కేసు నడుస్తుండగా పంచాయతీ దుకాణాల వేలం సరికాదు

కోట, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): కోర్టులో కేసు నడుస్తుండగా పంచాయతీ దుకాణాలకు వేలం నిర్వహించడం సరికాదని వ్యాపారులు అభ్యంతరం వ్యక్తం చేశారు. బుధవారం వారు నిరసన తెలిపారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ 1996లో ఆర్డీసీ అధికారులు 26 దుకాణాలకు ఖాళీ స్థలం కేటాయించారన్నారు. తాము సొంత నిధులతో గదులు నిర్మించుకొని వ్యాపారాలు చేసుకుంటున్నామని తెలిపారు. ప్రస్తుతం ఈ స్థలం విషయమై దుకాణదారులకు, పంచాయతీకి మధ్య కోర్టులో కేసు నడుస్తోందని, ఇలాంటి సమయంలో వేలం పాటలు ఎలా నిర్వహిస్తారని ప్రశ్నించారు. ఇదే విషయమై కోట పట్టణ టీడీపీ అధ్యక్షుడు షేక్ షంషుద్దీన్ మాట్లాడుతూ దుకాణాలకు వేలం నిర్వహించేందుకు గ్రామ పంచాయతీకి పూర్తి హక్కులు ఉన్నాయన్నారు. ఇందుకు సంబంధించి 2018లో కోట సివిల్ కోర్టు తీర్పు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ విషయాన్ని దుకాణదారులు గుర్తించి ఈనెల 30న వేలం పాటలకు సహకరించి పంచాయతీ అభివృద్ధికి దోహదం చేయాలని షంషుద్దీన్ కోరారు.

హైందవ శంఖారావాన్ని జయప్రదం చేయండి

వెంకటగిరి టౌన్, డిసెంబరు 25(ఆంధ్రజ్యోతి): విజయవాడ లైలా గ్రీన్ మెడోస్ మైదానంలో జనవరి 5వ తేదీన నిర్వహించే హైందవ శంఖారావం సభను జయప్రదం చేయాలని ప్రఖండ అధ్యక్షుడు నర్రా రవి బుధవారం పిలుపునిచ్చారు. విజయవాడ వెళ్లడానికి వెంకటగిరి నుంచి మూడు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేశామని తెలిపారు.



కోట విద్యానగర్ హోలిప్రేయర్ చర్చిలో ప్రసంగిస్తున్న జూనియర్ సివిల్ జడ్జి భరత్ కమల్







నాయుడుపేటలో కేక్ కట్‌చేస్తున్న వసంతకుమారి, పాస్టర్ ప్రేమ్‌కుమార్, శేఖర్, డాక్టర్ విజయామేరీ తదితరులు



హోలిప్రేయర్ చర్చిలో పేద మహిళలకు చీరలు పంపిణీ చేస్తున్న డాక్టర్ ప్రదీప్‌కుమార్, మేరీ సుజాత దంపతులు

సూళ్లూరుపేట పాలవల్లీవారివీధిలోని షారోన్ చర్చిలో కేక్‌కట్ చేస్తున్న ఎమ్మెల్యే విజయశ్రీ, పక్కన టీడీపీ నాయకులు సుధాకర్ రెడ్డి, రమేష్, ఏజీ కిషోర్ తదితరులు - వెంకటగిరిలోని పేతూరు లూథరన్ చర్చిలో ప్రార్థనలు చేస్తున్న క్రిస్టియన్లు

ఘనంగా క్రిస్మస్ వేడుకలు

తడ, సూళ్లూరుపేట, గూడూరు, చిల్లకూరు, ఓజిలి, నాయుడుపేట, పెళ్లకూరు, కోట, డక్కిలి, వెంకటగిరి టౌన్, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): క్రీస్తు జన్మదినం క్రిస్మస్ పండుగను క్రైస్తవులు ఘనంగా జరుపుకున్నారు. మంగళవారం అర్థరాత్రి తడలోని సైయింట్‌జాన్ లూథరన్ చర్చి, బాలయేసు పుణ్యక్షేత్రాలతో పాటు మండలంలోని వివిధ ప్రార్థనా స్థలాల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కేక్ కట్‌చేసి పంచిపెట్టారు. బుధవారం సాయంత్రం ర్యాలీ నిర్వహించారు. మతబోధకులు సురేంద్రపాల్, జోయల్‌వినిత్, జాన్ శశికుమార్, తడకండ్రిగ సర్పంచు తుమ్మా జయప్రద తదితరులు పాల్గొన్నారు. ● సూళ్లూరుపేట పట్టణంలోని పాలవల్లీవారివీధిలో ఉన్న షారోన్ చర్చిలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ పాల్గొన్నారు కేక్ కట్‌చేసి అందరికీ పంచిపెట్టారు. కార్యక్రమంలో టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి తిరుమూరు సుధాకర్ రెడ్డి, టీడీపీ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు ఆకుతోట రమేష్, ఏజీ కిషోర్, తెలుగు యువత రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాదవనాయుడు, టీడీపీ నాయకులు అలవల శ్రీనివాసులు, ఈవీ సురేష్ తదితరులు పాల్గొన్నారు. ● గూడూరు పట్టణంలోని చర్చిల్లో క్రిస్మస్ వేడుకలు జరుపుకొన్నారు. మంగళవారం రాత్రి నుంచే చర్చిల్లో ప్రార్థనలు నిర్వహించారు. స్థానిక ఎస్‌ఏఎల్‌సీ చర్చిలో పాస్టర్ డేవిడ్ ప్రశాంత్‌రాజ్ దైవ వ్యాక్యాన్ని వినిపించారు. అదేవిధంగా ప్రార్థనామందిరం, సెవెంత్ డే అడ్వంటిస్ట్ చర్చి, హోసన్నా ప్రార్థన మందిరం, బాప్టిస్ట్ చర్చి, చర్చి ఆఫ్ క్రైస్ట్, చర్చి ఆఫ్ గాడ్, రోమన్ కేథలిక్ చర్చి, సాల్వేషన్ ఆర్మీ చర్చి, బేతస్థ ప్రార్థన మందిరాల్లో పాస్టర్లు ప్రార్థనలను ప్రారంభించారు. పేదలకు దుప్పట్లు, ఆహార పొట్లాలు పంచిపెట్టారు. ● గూడూరు పట్టణం గాంధీనగర్‌లోని బేత్లేహేము ఆరాధనా మందిరంలో క్రిస్మస్ పండుగ సందర్భంగా బ్లెసింగ్ హ్యాండ్స్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పేదలకు దుస్తులను పంపిణీ చేశారు. ట్రస్ట్ ప్రతినిధి శ్రీనివాసులు, నాగరాజు, బాలపెంచలయ్య, బ్లెస్సీ, విజయ తదితరులు పాల్గొన్నారు. ● చిల్లకూరు మండలంలోని చర్చిల్లో క్రిస్మస్ వేడుకలు జరిగాయి. ఏరూరు సెయింట్ జాన్స్ లూథరన్ చర్చిలో కేక్‌కట్ చేసి పంచిపెట్టారు. అన్నదానం, దుస్తులు పంపిణీ చేశారు. ● ఓజిలి మండలంలోని కురుగొండ, వెంకటరెడ్డిపాళెం, ఓజిలి, అత్తివరం, కుందాం, ఆరిమేనిపాడు, సగుటూరు గ్రామాల్లోని చర్చిల్లో క్రిస్మస్ వేడుకలు జరిగాయి. ఓజిలిలోని సెయింట్ జాన్స్ లూథరన్ చర్చిలో పాస్టర్ రాజారత్నం క్రీస్తు సందేశాన్ని వివరించారు. ● నాయుడుపేట పట్టణంలోని జీసెస్ అపోస్తులు చర్చి, బేరిపేట లూథరన్ చర్చి, మేరీమాత చర్చిలో క్రిస్మస్ ప్రార్థనలు నిర్వహించారు. జీసెస్ అపోస్తులు చర్చిలో వ్యవస్థాపకురాలు వసంతకుమారి కేక్ కట్ చేసి పంచిపెట్టారు. ● పెళ్లకూరు మండలంలోని చెంబేడు, చావాలి, పెళ్లకూరు, చెన్నప్పనాయుడుపేట, చావాలి, శిరసనంబేడు గ్రామాల్లోని చర్చిల్లో క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. పేదలకు దుస్తులు పంపిణీ, అన్నదానం చేశారు. ● కోట మండల పరిధిలోని చిట్టేడు, గూడలి, కోటలోని బేరాకా, విద్యానగర్‌లోని ఎస్‌కేఎల్‌సీఎఫ్, చంద్రశేఖరపురం, తిన్నెలపూడి గ్రామాల్లోని చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. విద్యానగర్‌లోని హోలిప్రేయర్ చర్చిలో డాక్టర్ బిషప్ ప్రదీప్‌కుమార్, మేరీ సుజాత, బెన్నీ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి. కోట జూనియర్ సివిల్ జడ్జి భరత్‌కమల్ బిషప్ ఆశీర్వాదం పొందారు. అనంతరం న్యాయమూర్తి భరత్‌కమల్ క్రైస్తవ కుటుంబాలకు సందేశం ఇచ్చారు. పేద మహిళలకు ప్రదీప్‌కుమార్ చేతులమీదుగా చీరలు పంపిణీ చేశారు. ● డక్కిలిలోని బాలయేసు చర్చిలో క్రిస్మస్ వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. బీఎస్ఎస్ఎస్ డైరెక్టరు ప్రాన్సిస్, పాదర్ విన్నయ్య ఆధ్వర్యంలో ప్రార్థనలు నిర్వహించారు. కేక్ కట్‌చేసి పిల్లలకు పంచిపెట్టారు. అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఎంఈవో జగదీష్ బాబు తదితరులు పాల్గొన్నారు. ● వెంకటగిరి పట్టణంలోని కాశీపేటలో ఉన్న పేతూరు లూథరన్ చర్చి, చింతగుంటలో సియోన్ గాస్‌పాల్ చర్చి, రైల్వే స్టేషన్ పరిధిలోని షకీనా చర్చి, బెరయ ప్రార్థనా మందిరం, ఎస్టీ ప్రాన్సిస్ చర్చి, తిరుపతి రోడ్డులోని బెతెల్ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కేక్ కట్ చేసి చిన్నారులకు పంపిణీ చేశారు.







డక్కిలిలోని బాలఏసు చర్చి, గూడూరులోని ఏరూరు సెయింట్ జాన్స్ లూథరన్ చర్చిలో కేక్‌కట్ చేస్తున్న చిన్నారులు - గూడూరులో పేదలకు దుస్తులు అందజేస్తున్న బ్లెస్సింగ్ హ్యాండ్స్ చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులు

అందరి సమన్వయంతో విజయవంతంగా సభ్యత్వ నమోదు

గూడూరు అర్బన్, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): నియోజకవర్గ పరిధిలోని టీడీపీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్ అన్నారు. బుధవారం నెల్లూరులోని ఎమ్మెల్యే నివాసం వద్ద టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర సభ్యుడు వెంకటేష్‌ను అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సభ్యత్వ నమోదులో గూడూరు నియోజకవర్గాన్ని రాష్ట్రంలో మూడో స్థానంలో నిలిపేందుకు కృషి చేసిన టీఎన్ఎస్ఎఫ్ నాయకుడు వెంకటేష్ టాప్ రెఫరల్‌గా నిలవడంతో ఆయనను సన్మానించారు. ఇప్పటికే నియోజకవర్గంలో 55వేలకు పైగా సభ్యత్వాలు నమోదు చేశామని, త్వరలోనే 60వేల లక్ష్యాన్ని అధిగమించేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో తానంకి నానాజీ, శీలం కిరణ్‌కుమార్, పులిమి శ్రీనివాసులు, అబ్దుల్‌రహీం, ఆరికట్ల మస్తాన్ నాయుడు, బిల్లు చెంచురామయ్య, వాటంబేడు శివకుమార్, బత్తిని ప్రణీత్, ముప్పా చరణ్, వేముల సునీల్, సందీప్, రవీంద్రరెడ్డి, నాగరాజు, సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.



టీఎన్ఎస్ఎఫ్ నాయకుడు వెంకటేష్‌ను సన్మానిస్తున్న ఎమ్మెల్యే సునీల్‌కుమార్, తానంకి నానాజీ, శీలం కిరణ్‌కుమార్ తదితరులు

చాగణం ట్రస్టు సేవలు అభినందనీయం



మహిళకు దుస్తులు అందజేస్తున్న డీఎస్పీ చెంచుబాబు, ట్రస్టు సీఈవో సీతారామనాయుడు

నాయుడుపేట టౌన్, డిసెంబరు 25(ఆంధ్రజ్యోతి): చాగణం లలితమ్మ, భాస్కర్‌రావు మెమోరియల్ ట్రస్టు అందిస్తున్న సేవలు అభినందనీయమని నాయుడుపేట డీఎస్పీ చెంచుబాబు అన్నారు. బుధవారం పట్టణంలో చాగణం లలితమ్మ, భాస్కర్‌రావు మెమోరియల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన టైలరింగ్, మగ్గం, కంప్యూటర్ శిక్షణ కేంద్రాన్ని డీఎస్పీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రస్టు ద్వారా ఉచితంగా శిక్షణ అందించడం వల్ల ఎంతో మందికి ఉపాధి కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సీఈవో సీతారామ నాయుడు, ఏవో కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నేడు ఆర్థోపెడిక్ ఉచిత వైద్య శిబిరం

వెంకటగిరి టౌన్, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గంగోడు నాగేశ్వరరావు ఇంటి వద్ద గురువారం ఉదయం 6 గంటలకు తిరుపతి బర్డ్ ఆస్పత్రి మాజీ డైరెక్టర్ డాక్టర్ జగదీష్ ఆధ్వర్యంలో ఉచిత ఆర్థోపెడిక్ వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు నిర్వహకులు తెలిపారు. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

చెత్త కుప్పల తొలగింపు

వెంకటగిరి టౌన్, డిసెంబరు 25(ఆంధ్రజ్యోతి): వెంకటగిరి పట్టణంలో ఎక్కడా చూసినా చెత్తకుప్పలే దర్శనమిస్తున్నాయని ఆంధ్రజ్యోతిలో వచ్చిన వార్తకు మున్సిపల్ అధికారులు స్పందించారు. బుధవారం పట్టణంలోని పలు ప్రాంతాల్లో రోడ్లపై ఉన్న చెత్తకుప్పలను తొలగింపు పనులు చేపట్టారు. మున్సిపల్ కార్మికులు ఉదయాన్నే ట్రాక్టర్లు తీసుకువచ్చి చెత్త తీసి తరలించారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

వెంకటగిరి టౌన్, డిసెంబరు 25(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని రామలింగేశ్వర స్వామి ఆలయంలో స్వామి వివేకానందా యువసైన్యం నూతన క్యాలెండర్‌ను ఆనం చెంచు సుబ్బారెడ్డి, ఏపీపీ ప్రకృతి కుమార్ బుధవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో సభ్యులు ఫణీంద్ర, ధనియాల శ్యాం, చిన్నమద్దేరి గోపీనాథ్, మన్నూరు అరవింద, దండోలు శ్రీనివాసులు, చిట్టమూరి చరణ్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

రెండో విడత ధనుర్మాస బస్సు యాత్ర

తిరుపతి(ఆర్టీసీ), డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): ధనుర్మాసం సందర్భంగా ఆర్టీసీ రెండో విడత బస్సుయాత్ర బుధవారం ఉదయం మొదలైంది. సెంట్రల్ బస్టేషన్ నుంచి బయలుదేరిన రెండు బస్సులు కాణిపాకం, శ్రీపురం, కాంచీపురానికి వెళ్లి తిరిగి అర్థరాత్రి తిరుపతి డిపోకు చేరుకుంటాయి.

భూ వివాదంలో దాడి

ఐదుగురికి గాయాలు

బాలాయపల్లి, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): భూ వివాదమై జరిగిన ఘర్షణలో ఐదుగురు గాయపడిన ఘటన బాలాయపల్లి మండలంలోని మన్నూరు బుధవారం చోటు చేసుకుంది. బాధితుల కథనం మేరకు వివరాలు... మన్నూరు గ్రామానికి చెందిన కాటూరు రామతులసి చెన్నైలో ఉంటోంది. ఆమెకు స్థానికంగా ఉన్న భూమిని సమీపంలోని బీసీ కాలనీకి చెందిన కొందరు ఆక్రమంచుకునే ప్రయత్నం చేస్తున్నారు. దీంతో రామతులసి బుధవారం గ్రామానికి చేరుకుని భూమిని పరిశీలిస్తుండగా బీసీ కాలనీవాసులు ఆమెతో వాగ్వాదానికి దిగారు. ఈ క్రమంలో స్థానిక ఎస్సీ కాలనీకి చెందిన చెన్నూరు మస్తాన్, ఒప్పతొట్టి రమణయ్య, ఒప్పతొట్టి చిరంజీవి, గంపా సంపూర్ణమ్మ, చెన్నూరు సుజాత సర్దిచెప్పేందుకు ప్రయత్నించగా వారిపై బీసీ కాలనీకి చెందిన జడపల్లి సురేష్, జడపల్లి బాబు, జడపల్లి సురేంద్ర, శ్రీనివాసులు, పరుచూరి రత్నమ్మ, వినయ్ దాడి చేసి గాయపరిచారు. క్షతగాత్రులు చికిత్స నిమిత్తం వెంకటగిరి ప్రభుత్వాస్పత్రిలో చేరారు. ఇద్దరికి తీవ్ర గాయాలు కావడంతో వారిని మెరుగైన వైద్యం కోసం తిరుపతి తరలించారు. బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

కారు ఢీకొని ఒకరికి తీవ్ర గాయాలు

తడ, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): కారు ఢీకొని ఒక వ్యక్తికి తీవ్ర గాయాలు అయ్యాయి. వరదయ్యపాళెం మండలం తొండూరు గ్రామానికి చెందిన వెంకటేష్ బైక్‌పై తడకు వెళ్తుండగా శ్రీకాళహస్తి రోడ్డులో కారు వేగంగా వచ్చి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో వెంకటేష్ కుడికాలు విరిగిపోయింది. 108 వాహనంలో క్షతగాత్రుడిని ప్రభుత్వాస్పత్రికి తరలించి ప్రథమ చికిత్స అందించారు. అక్కడ నుంచి మెరుగైన వైద్యం కోసం తిరుపతికి తీసుకెళ్లారు. ఈ ప్రమాదంపై పోలీసులకు ఫిర్యాదు అందలేదు.

బాలింతలకు దుస్తులు, పౌష్టికాహారం పంపిణీ



బాలింతలకు దుస్తులు, పౌష్టికాహారం అందజేస్తున్న క్లబ్ సభ్యులు

గూడూరు అర్బన్, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): స్థానిక ఏరియా ఆస్పత్రిలో బుధవారం వైజేపీ లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో బాలింతలకు దుస్తులు, పౌష్టికాహారాన్ని అందజేశారు. కార్యక్రమంలో ఆర్‌పీ రావు, గోపీనాథరెడ్డి, సుబ్రహ్మణ్యం, శ్రీనివాస్, ప్రసాద్ పాల్గొన్నారు.

మనుధర్మ శాస్త్రం ప్రతుల దహనం

కోట, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): స్థానిక ఆర్టీసీ బస్టాండ్ సెంటర్‌లోఅంబేద్కర్ విగ్రహం వద్ద ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఆధ్వర్యంలో మనుధర్మ శాస్త్ర ప్రతులను దహనం చేశారు. అంతకముందు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాటసమితి నాయకులు మీజూరు మాధవ్, అశోక్ కాంబ్లే, పాలా మల్లికార్జున్ పాల్గొన్నారు.

అనుమానాస్పద స్థితిలో ఒకరి మృతి

వెంకటగిరి టౌన్, డిసెంబరు 25,(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని కన్యకాపరమేశ్వరి ఆలయం వద్ద నివాసం ఉంటున్న సోమశేఖర్(46) అనుమానాస్పద స్థితిలో మృతి చెందారు. కుటుంబ సభ్యుల వివరాల మేరకు... మంగళవారం సోమశేఖర్ జగనన్న కాలనీలోని ఇంటి వద్దకు వెళాడు. అప్పటి నుంచి రెండు రోజులైనా ఫోన్ చేయకపోవడంతో బుధవారం సాయంత్రం కుటుంబ సభ్యులు వెళ్లగా రోడ్డుపై పడి ఉండడంతో 108వాహనంలో ప్రభుత్వాస్పత్రికి తీసుకెళ్లారు. అప్పటికే సోమశేఖర్ మరణించారని డాక్టర్లు నిర్ధారించారు. మృతదేహానికి గురువారం పోస్టుమార్టం చేస్తామని డాక్టర్ సాయి తెలిపారు.

అంతర్‌జిల్లాల దొంగ అరెస్ట్

117 గ్రాముల బంగారు ఆభరణాలు స్వాధీనం



నిందితుడి వివరాలను వెల్లడిస్తున్న సీఐ మద్దయ్య ఆచారి

పాకాల, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): అంతర్‌జిల్లాల దొంగను పోలీసులు పట్టుకుని 117 గ్రాముల బంగారు ఆభరణాలు, రూ.40వేలు నగదు స్వాధీనం చేసుకున్నారు. సీఐ మద్దయ్య ఆచారి కథనం మేరకు... ఇటీవల పాకాల పరిసరాల్లో వరుసగా చోరీల జరుగుతున్నాయి. దీంతో ప్రత్యేక నిఘా పెట్టారు. ఈక్రమంలో మంగళవారం సాయంత్రం పాకాల రైల్వే స్టేషన్ ఎదుట అనుమానాస్పదంగా తిరుగుతున్న ఓ వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అన్నమయ్య జిల్లా మదనపల్లె రామారావు కాలనీకి చెందిన శ్రీనివాసులుగా గుర్తించారు. నిందితుడు చిత్తూరు, కదిరి, మదనపల్లె ప్రాంతాల్లో చోరీలకు పాల్పడుతూ పదేళ్లుగా తప్పించుకు తిరుగుతున్నాడు. వివిధ జిల్లాల్లో 20 కేసులున్నాయి. తాజాగా ఇతని నుంచి 117 గ్రాముల బంగారు ఆభరణాలు, రూ.40వేలు నగదు స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి రిమాండుకు తరలించామ సీఐ తెలిపారు.

తిరుపతిలో ఈవో సుడిగాలి పర్యటన

వైకుంఠ ఏకాదశి టికెట్ల పంపిణీ ఏర్పాట్లపై సమీక్ష

తిరుపతి(నేరవిభాగం), డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): టీటీడీ ఈవో శ్యామలరావు బుధవారం తిరుపతిలో సుడిగాలి పర్యటన చేశారు. వైకుంఠ ఏకాదశికి సంబంధించి వచ్చేనెల 8వ తేదీ నుంచి జారీ చేయనున్న టికెట్ కౌంటర్లను పరిశీలించారు. ముందుగా రామచంద్ర పుష్కరిణి వద్ద చేస్తున్న ఏర్పాట్లను పరిశీలించారు. గత ఏడాది 10 రోజుల పాటు టికెట్లు జారీ చేశామని, ఈసారి మూడు రోజులు మాత్రమే ఇస్తే కౌంటర్ల వద్ద తొక్కిసలాట జరిగే అవకాశాలున్నాయని అధికారులు ఈవో దృష్టికి తెచ్చారు. కొన్ని కౌంటర్ల వద్ద భక్తులు గంటల తరబడి రోడ్లపై నిలబడాల్సి వస్తుందని చెప్పగా టెంట్లు వేసి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేయాలని ఈవో ఆదేశించారు. అనంతరం భూదేవి కాంప్లెక్సు, జీవకోన, మున్సిపల్ గ్రౌండు, బైరాగిపట్టెడ, ఎంఆర్‌పల్లి ప్రాంతాల్లో కౌంటర్ల స్థితిగతులపై ఆరా తీశారు. కౌంటర్ల వద్ద తాగునీరు, మరుగుదొడ్లు, ఆహార పొట్లాలు ఏర్పాటు చేయాలన్నారు. పోలీసు, టీటీడీ, రెవెన్యూ, ఇతర శాఖలు సమన్వయంతో పనిచేసి మంచి పేరు తీసుకురావాలన్నారు. అదనపు ఈవో వెంకయ్య చౌదరి, సీవీఎస్‌వో శ్రీధర్, కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఎస్పీ సుబ్బరాయుడు, జేఈవో గౌతమి, సీఈ సత్యనారాయణ, ఎస్ఈ వెంకటేశ్వర్లు, మనోహర్, ట్రాన్స్‌పోర్టు జీఎం శేషారెడ్డి, టీటీడీ చీఫ్ పీఆర్‌ఓ రవి, తిరుపతి అదనపు ఎస్పీలు వెంకట్రావు, రవిమనోహరాచారి, తిరుపతి డీఎస్పీ వెంకటనారాయణ, వీజీవో, ఏవీఎస్‌ఓలు మోహన్‌రెడ్డి, సతీష్ ఆయన వెంట ఉన్నారు.

9వ తేదీ ఉదయం 5 నుంచి టికెట్లు జారీ

వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకుని జనవరి 9వ తేదీ ఉదయం 5 గంటల నుంచి మూడు రోజుల పాటు తిరుపతిలోని ఎనిమిది కౌంటర్లు, తిరుమలలోని ఒక కౌంటరు ద్వారా టికెట్లు జారీ చేస్తామని టీటీడీ ఈవో శ్యామలరావు చెప్పారు. భూదేవి కాంప్లెక్సు వద్ద ఆయన మీడియాతో మాట్లాడుతూ భక్తులు ఆధార్ కార్డులు చూపించి, టోకెన్లు పొందవచ్చన్నారు. ఈసారి ఫొటోతో కూడిన స్లిప్పులు జారీ చేస్తున్నట్లు చెప్పారు. 10నుంచి 19వ తేదీ వరకు వైకుంఠ ద్వార దర్శనానికి ఏర్పాట్లు పూర్తి చేస్తున్నామన్నారు.